కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ సోమవారం 19 మే 2025
సంపుటి: 15, సంచిక: 42, పేజీలు 6, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



కారులో ఊపిరి ఆడక...

## నలుగురు చిన్నారుల మృతి

విజయనగరంలో విషాదం

2



మాజీ ఎంపీ

## నందిగం అరెస్ట్

పీఎస్ ఎదుట అతడి భార్య ఆందోళన

2

### ఇరుకు గదుల్లో పాఠశాలలు...

# ప్రమాదపుటంచున విద్యార్థులు

పాతబస్తీ అగ్నిప్రమాదం సంఘటనతో నగరంలో అక్రమంగా నిర్మించిన బహుళ అంతస్తుల్లో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలల తీరు చర్చనీయాంశంగా మారింది. పలు ప్రాంతాలలోని పాఠశాల భవనాలకు మునిసిపల్ అనుమతులు లేవని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నా, లంచాలకు అలవాటు పడిన అధికారులు ప్రభుత్వ గుర్తింపును జారీచేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఉదాహరణకు అంబర్పేట చెన్నారెడ్డి నగర్ లోని ఓ ప్రైవేటు పాఠశాల భవనం 200 గజాలలో ఐదంతస్తులు నిర్మించారు. కానీ విద్యాశాఖ రికార్డుల్లో మాత్రం పాఠశాల ఆట స్థలమే 1200 గజాలుగా అధికారులు ధ్రువీకరించి పాఠశాలకు అనుమతులు మంజూరు చేయడం విద్యాశాఖ లంచావతారానికి నిదర్శనంగా మారింది. ప్రభుత్వం ఇకనైనా ప్రైవేట్ పాఠశాలల భవనాలను తనిఖీలు చేపట్టి విద్యార్థుల జీవితాలతో వ్యాపారం చేస్తున్న యాజమాన్యాలపై కొరడా ఝులిపించాల్సిన అవసరం ఉంది.

## పాతబస్తీలో అగ్నిప్రమాదం 17 మంది మృతి




- మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులు
- షార్ట్ సర్క్యూటే కారణమని అంచనా వేస్తున్న అధికారులు
- సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి.. బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆదేశం
- ఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రధానమంత్రి మోడీ దిగ్భ్రాంతి మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా





2



ఇజ్రాయెల్ దాడుల్లో

## హమాస్ చీఫ్ హతం!

అతని మృత దేహాన్ని గుర్తించినట్లు తెలిపిన న్యూస్ అవుట్ లెట్ అల్- హదత్

2

మాకు తుపాకులు ఇస్తే

## తీవ్రవాదుల తలలు తెస్తాం



దేశ భక్తి ఉట్టిపడేలా

నంద్యాలలో తిరంగా యాత్ర

హాజరైన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల మే 18 (నిఘా న్యూస్) అందమైన సుందర కాశ్మీర్ ను చూసి వద్దాం అనుకున్న పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదలు కాశ్మీర్ లోని పహాల్గాంలో దాడి చేసి మత పరంగా విభజించి కేవలం హిందువులను వారి పిల్లలు, భార్యల ముందే అతి దారుణంగా హత్య చేయడం ఎంతో భాధేస్తోందని, ఇలాంటి ముష్కరులకు భూమి మీద బ్రతికే అర్హత లేదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. భారత త్రివిధ దళాలు పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాధులపై నిర్వహించిన ఆపరేషన్




మహానాడు ఏర్పాట్లపై

## మంత్రుల బృందం సమీక్ష

కడపలో ఈనెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్న టీడీపీ మహానాడు

అమరావతి మే 18 (నిఘా న్యూస్) కడప నగరంలోని పబ్బాపురం దగ్గర నిర్వహించనున్న తెలుగు దేశం పార్టీ మహానాడు ఏర్పాట్లపై మంత్రుల బృందం సమీక్షా సమావేశం నిర్వహించింది. మహానాడు నిర్వహణ కమిటీలతో మంత్రుల బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. సభా ప్రాంగణాన్ని ఎలా ఏర్పాటు చేయాలి ,వీఐపీల భద్రత, ఆహారం, తాగునీరు, వసతులపై ప్రధానంగా సమీక్షించారు. కనివినీ ఎరుగని రీతిలో భారీ విజయాన్ని నమోదు చేసి అధికారాన్ని చేజిక్కించుకున్న తర్వాత జరుగుతున్న మహానాడు కావడంతో ఏ చిన్న సమస్య కూడా తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని సూచించిన మంత్రులు. ఈ సమీక్షా సమావేశానికి రాయలసీమ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీతో పాటు,హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కడప జిల్లా ఇంఛార్జ్ మంత్రి సవిత, అనగాని సత్య ప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి,

..మిగతా 2లో



2

లష్కరే తోయిబా ఉగ్రవాది

## సైఫుల్లా హతం

నీటి గుంతలో పడి ముగ్గురు

## చిన్నారుల మృతి



2



తెలంగాణలో

## లిక్కర్ ధరలు పెంపు

క్వార్టర్‌పై రూ.10, హాఫ్ బాటిల్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.40 చొప్పున పెరిగిన ధరలు

2

# బిడ్డా బట్టలిప్పి ఉరికిస్తాం!



మాజీమంత్రి నిరంజన్ రెడ్డి భూకబ్జాదారుడని నిరూపించాము

భూ కబ్జాదారుడిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి


2

బీజేపీకి ఎంఐఎం

## బీ-టీమ్ కాదు

హిందూ ఓట్ల ఏకీకరణ, విపక్షాల వైఫల్యమే బీజేపీ గెలుపుకు కారణం

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ



2

## మాకు తుపాకులు ఇస్తే తీవ్రవాదుల తలలు తెస్తాం

మొదటి పేజీ తరువాయి...

సింధూర్ అద్భుతంగా విజయం సాధించిన సందర్భంగా ఆదివారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి నాయకత్వంలో భారీ తిరంగా ర్యాలీ నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి గాంధీ చౌక్ వరకు భోలో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదులు నశించాలి, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాధాలతో ఉత్సహంగా సాగి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ చౌక్ లోనే సైనికులు, మాజీ సైనికులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆధ్వర్యంలో సన్మానం చేసి, అమర జవాన్ మురళీ నాయక్ కు, పహేల్గాం మృతులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ భారత దేశం ధర్మాన్ని నమ్ముకుందని, పాకిస్తాన్ పై భారత్ ముందు యుద్ధం మొదలు పెట్టలేదన్నారు. అయితే భారత్ జోలికి వస్తే తాటా తీస్తామని భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు, మన శత్రుదేశాలకు స్పష్టంగా అర్థమయ్యేలా నిరూపించారని. ఆపరేషన్ సింధూర్ ఇది టైటిల్ మాత్రమేనని అసలు సినిమా ముందుందని మన రక్షణ, హోం మంత్రులు ఇప్పటికే చెప్పారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మన మహిళల సింధూరం తుడిపిన తీవ్రవాధులకు మన మహిళా సైనికుల ద్వారానే గట్టి బుద్ధి చెప్పడం జరిగిందని, ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వెతికి వెంట బడి తీవ్రవాదుల తలలు తీసే సత్తా ప్రతి భారతీయుడికి ఉందన్నారు. మా నంద్యాల ప్రజలకు ప్రభుత్వం తుపాకులు ఇస్తే పాకిస్తాన్ లోకి వెళ్లి తీవ్రవాదుల తలలు తెస్తాం అంటూ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. ఈ తిరంగా ర్యాలీలో నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనారటీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులు ముస్తాక్ అహమ్మద్, టీడీపీ యువనేత ఎన్ ఎం డీ ఫిరోజ్, శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్. జి. రామకృష్ణా రెడ్డి, దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ బాబన్, సెంట్రల్ సివిల్ సప్లయ్ కమిటీ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, మాజీ సైనికులు, సైనిక కుటుంబాలు, బార్ అసోసియేషన్, నంద్యాల వైద్యుల సంఘం, పలు విద్యాసంస్థల అధినేతలు, అధ్యాపకులు, ఉపాధ్యాయ , ఉద్యోగ, విద్యార్థి, మహిళా, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, ఎన్ సి సి విద్యార్థులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ నందిగం అరెస్ట్

### పీఎస్ ఎదుట అతడి భార్య ఆందోళన

**గుంటూరు మే 18 (నిఘా న్యూస్)** ఇసుకపల్లి రాజు అనే వ్యక్తిపై దాడి కేసులో మాజీ ఎంపీ, వైసీపీ నేత నందిగం సురేష్‌ను తుళ్లూరు పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. నందిగం సురేష్ అరెస్ట్‌పై సమాచారం అందుకున్న అతడి భార్య బేబీ లత తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఆందోళనకు దిగారు. తన భర్తను అన్యాయంగా అరెస్ట్ చేశారంటూ ఆమె ఆరోపించారు. తన భర్త నందిగం సురేష్‌ను వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అయితే తన భర్త రాజుపై మాజీ ఎంపీ నందిగం సురేశ్ దాడి చేశారంటూ లక్ష్మీ అనే మహిళ తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శనివారం తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరువర్గాల మధ్య దాడి చోటు చేసుకుంది. ఈ దాడిలో రాజు అనే వ్యక్తికి గాయాలయ్యాయి. దీంతో అతడిని చికిత్స నిమిత్తం శనివారం రాత్రి మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. శనివారం రాత్రి ఉద్దండరాయుని పాలెంలోకి వేగంగా కారు దూసుకొచ్చింది. కారు అతివేగంపై డ్రైవర్‌ను రాజు మందలించారు. అక్కడికి కాసేపటి తర్వాత సురేష్ అనుచరులు వచ్చి అతడిపై దాడి చేసి సురేష్ ఇంటికి బలవంతంగా తీసుకెళ్లారు. ఆ క్రమంలో అక్కడ మరోసారి సురేష్, అతడి సోదరుడు ప్రభుదాసుతోపాటు ఇతరులు రాజుపై దాడి చేశారు. గాయాలపాలైన రాజుని కుటుంబసభ్యులు మంగళగిరి ఎయిమ్స్‌లో చేర్చారు. అనంతరం రాజు భార్య లక్ష్మీ తుళ్లూరు పోలీసులను ఆశ్రయించారు. దీంతో నందిగం సురేష్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా సురేష్ సోదరుడు, బంధువుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## బీజేపీకి ఎంఐఎం బీ-టీమ్ కాదు

### ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్ మే 18 (నిఘా న్యూస్)** హిందూ ఓట్లను ఏకీకృతం చేయడం వల్లే బీజేపీ దేశవ్యాప్తంగా ఎన్నికల్లో వరసగా గెలుస్తోందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఇందుకు ప్రతిపక్షాల వైఫల్యం కూడా కారణమవుతుందని చెప్పారు. బీజేపీకి ఎంఐఎం బీ-టీమ్ అవునా అని ప్రశ్నించిన సమయంలో ఆదివారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తరుచుగా ప్రతిపక్షాలు ఎంఐఎంపై చేసే ఈ ఆరోపణలపై ఓవైసీ స్పందిస్తూ ఇది తనను నిందించడానికి, ముస్లింలకు ప్రాతినిధ్యం వహిస్తున్న తన పార్టీ పట్ల ప్రతిపక్షాల ద్వేషం తప్ప మరొకటి కాదని అన్నారు. ప్రతిపక్ష వైఫల్యాల వల్ల బీజేపీ అధికారంలోకి వస్తుందని, దాదాపుగా 50 శాతం హిందూ ఓట్లను ఏకీకృతం చేయడం ద్వారా బీజేపీ ఎన్నికల్లో గెలుస్తుందని చెప్పారు. మీరు నాపై ఎలా నిందలు వేస్తారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో నేను హైదరాబాద్, ఔరంగాబాద్, కిషన్ గంజ్, మరికొన్ని స్థానాల్లో పోటీ చేస్తే, బీజేపీ 240 సీట్లు గెలిస్తే, నేను బాధ్యత వహిస్తానా అని ఆయన అడిగారు. ప్రతిపక్ష పార్టీలు ముస్లిం ఓట్లను తేలికగా తీసుకుంటున్నాయని , వారి నిజమైన ఆందోళనలను పెద్దగా పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రతీ వర్గానికి రాజకీయ నాయకత్వం కొరుకుంటున్న వారు, ముస్లింలకు మాత్రం ఉండకూడదని అనుకుంటున్నారని ప్రతిపక్షాలను విమర్శించారు. ముస్లింలు దాదాపుగా 15 శాతం ఉంటే, చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం 4 శాతం మాత్రమే అని చెప్పారు. రాజకీయ పార్టీలు ముస్లింలను ఓటు బ్యాంకులుగా చూడటం మానేసి, వారికి విద్యను అందించడానికి, వారికి న్యాయంగా వ్యవహరించడానికి వారికి ఉద్యోగాలు ఇవ్వడానికి కృషి చేయాలని కోరారు

## తెలంగాణలో లిక్కర్ ధరలు పెంపు

**హైదరాబాద్ మే 18 (నిఘా న్యూస్)** మందుబాబులకు రేవంత్ సర్కారు షాక్ ఇచ్చింది. ఇటీవల బీర్ల ధరలను పెంచిన ప్రభుత్వం తాజాగా మద్యం ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. విస్కీ, బ్రాందీ క్వార్టర్‌పై రూ.10, హాఫ్ బాటిల్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.40 చొప్పున పేర్కొంది. ఈ మేరకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆదివారం సర్క్యూలర్ జారీ చేసింది. పెరిగిన ధరలు ఈ నెల 19 నుంచి అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే, చీప్ లిక్కర్ ధరల్లో ఎలాంటి మార్పు లుండవని పేర్కొంది. మద్యం ధరల పెంపుపై మందుబాబులో మండిపడుతున్నారు. అయితే, ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వం మద్యం ధరలను సవరించినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా వేసవికి ముందు ఫిబ్రవరిలో బీర్ల ధరలు ఒకేసారి 15శాతం పెంచారు. రిటైర్డ్ జడ్జి జైస్వాల్ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు ఎక్సైజ్‌శాఖ ధరల పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ప్రభుత్వం బీర్ల ధరలను సవరించింది. ఇదిలా ఉండగా గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది బీర్ల అమ్మకాలు భారీగా పెరిగాయని ఎక్సైజ్‌శాఖ పేర్కొంది. గత నెలలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి రూ.3,272.32 కోట్ల వరకు ఆదాయం వచ్చింది.

## ఇరుకు గదుల్లో పాఠశాలలు...

# ప్రమాదపుటంచున విద్యార్థులు




**హైదరాబాద్ మే 18 (నిఘా న్యూస్)** చార్మినార్ సమీపంలోని మీర్‌చౌక్ అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య 17కు పెరిగింది. ఆదివారం తెల్లవారుజామున మీర్‌చౌక్‌లోని గుల్జార్‌హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగడంతో 17 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేశారు. గాయపడినవారిని మలక్‌పేట యశోద, హైదర్‌గూడ అపోలో, డీఆర్‌డీఎల్ అపోలో, ఉస్మానియా, నాంపల్లి కేర్ హాస్పిటల్లకు తరలించారు. ఘటనా స్థలంలోనే ముగ్గురు మరణించగా, మిగిలినవారు దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందారు.
అగ్నిప్రమాదంలో మరణించినవారిని ఆరుషి జైన్ (17), శీతల్ జైన్ (37), సుమిత్ర (65), మున్ని బాయి (72), ప్రథమ్ (13), అభిషేక్ మోడీ (30), రాజేంద్ర కుమార్ (67), ఇరాజ్ (2), ప్రియాన్ష్ (6), హర్షలి గుప్తా (7), ఇదిక్కి (4), అన్య (3), పంకజ్ (36), వర్ష (35), రజని అగర్వాల్ (32), రిషభ్ (4), ప్రీతం అగర్వాల్ (1)గా గుర్తించారు.
గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, ఫైర్ విభాగం చేపడుతన్న చర్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. గాయపడిన వారిని వెంటనే హాస్పిటల్స్‌కు తరలించి మెరుగైన వైద్య సాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు అండగా ఉంటామన్నారు. బాధితులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద ఘటనపై హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆరా తీశారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని సూచించారు.
దీంతో అగ్నిప్రమాద ఘటనా స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రమాద కారణాలపై అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, సౌత్‌జోన్ డీసీపీ స్నేహా మిశ్రా నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం 6.16 గంటల సమయంలో ఫైర్ సిబ్బందికి సమాచారం అందిందని చెప్పారు. వెంటనే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారని మంటలను ఆర్పేశారు.
అగ్నిప్రమాదంలో 17 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారని వెల్లడించారు. వారిలో ఎక్కువ మంది మరణించారని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం తరఫున అండగా ఉంటామన్నారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని సీఎం ఆదేశారని తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తామన్నారు.
అగ్ని ప్రమాదంలో కుట్ర కోణం లేదని, ప్రమాద వశాత్తు జరిగిందని చెప్పారు. ఏ అధికారి నిర్లక్ష్యం చేయకుండా ప్రమాద తీవ్రతను తగ్గించారు. చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. చనిపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం సంతాపం ప్రకటించింది. ఘటనలో 17 మంది ఉన్నారని, ఎంతమంది చనిపోయారనేది అధికారికంగా తెలియాల్సి ఉందని చెప్పారు.

### అగ్నిప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు మోదీ. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేల పరిహారం అందిస్తామని స్పష్టం చేశారు ప్రధాని మోదీ. కాగా పాత బస్తీలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో మృతుల సంఖ్య 17కి చేరింది. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఉస్మానియా ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్.

## ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ చీఫ్ హతం!

### అతని మృత దేహాన్ని గుర్తించినట్లు తెలిపిన న్యూస్ అవుట్ లెట్ అల్- హదత్

**ఇజ్రాయెల్ మే 18:** హమాస్, హెజ్బొల్లా మిలిటెంట్ గ్రూపులపై వరుసబెట్టి దాడులు సాగిస్తూ వస్తోన్న ఇజ్రాయెల్ మరో పురోగతిని సాధించింది. హమాస్ చీఫ్ కమాండర్‌ను హతమార్చింది. అతని మృతదేహాన్ని గుర్తించినట్లు సౌదీ అరేబియాకు చెందిన న్యూస్ అవుట్ లెట్ అల్- హదత్ తెలిపింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ప్రతీకార దాడులతో ఏడాదిన్నర కాలంగా మధ్య తూర్పు దేశాలు భగ్గుమంటోన్న విషయం తెలిసిందే. రోజుల తరబడి దాడులు ప్రతిదాడులు కొనసాగుతోన్నాయి. ఈ రీజియన్ చల్లారట్లేదు. ఇజ్రాయెల్, గాజా, లెబనాన్ రోజూ పరస్పర దాడులకు దిగుతోన్నాయి. గాజాలో హమాస్, లెబనాన్‌లో హెజ్బొల్లా మిలిటెంట్ గ్రూపులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ మిస్సైళ్లు, రాకెట్లను సంధిస్తూ వస్తోంది. ఈ దాడుల్లో ఈ రెండు గ్రూప్‌లకు చెందిన పెద్ద తలకాయలు తెగిపడ్డాయి. హసన్ నస్రల్లా, యాహ్యా సిన్వర్, ఇస్మాయిల్ హనియె, సమీ తాలెబ్ అబ్దల్లా, ఫతా షరీఫ్, మర్వాన్ ఇసా, ఇబ్రహిం వకీల్, అహ్మద్ వహ్బా వంటి సీనియర్ నాయకులు, కమాండర్లు హతం అయ్యారు. హషెమ్ షఫియోద్దీన్, హుస్సేన్ అలీ హాజీమాను మట్టుపెట్టింది ఇజ్రాయెల్. దీనికి కారణాలు లేకపోలేదు. 2023 అక్టోబర్ 7వ తేదీన హమాస్ ఇజ్రాయెల్‌పై భీకర దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. అప్పట్లో ఇజ్రాయెల్ సరిహద్దు ప్రాంతాలకు చెందిన పలువురిని అపహరించింది హమాస్. దీనికి ప్రతీకారాన్ని తీర్చుకుంటూ వచ్చింది ఇజ్రాయెల్. ఈ ఏడాది ద్వితీయార్థం నుంచీ క్రమం తప్పకుండా డ్రోన్ దాడులను నిర్వహించింది. హెజ్బొల్లా, హమాస్ ఈ రెండింటినీ ఏకకాలంలో మట్టుపెట్టింది. లెబనాన్, గాజాల్లో మొత్తంగా 1,300లకు పైగా ఆయా మిలిటెంట్ గ్రూపుల స్థావరాలపై ఈ దాడులు సాగించింది ఇజ్రాయెల్. బీకా వ్యాలీ,సిడాన్, మర్జయాన్, నబాటి, టయర్, జెజీన్, జెహ్రానీ జిల్లాలతో పాటు తూర్పు ప్రాంతంలోని జహ్లేయ్, బాల్బెక్, హెర్మెల్ వంటి ప్రాంతాలపై నిరంతరాయంగా దాడులు సాగుతోన్నాయి. ఈ దాడుల్లో హమాస్ చీఫ్ కమాండర్ మహ్మద్ సిన్వర్ మరణించినట్లు అల్ హదత్ తెలిపింది. గాజాలోని ఖాన్ యూనిస్ లో గల ఓ టన్నెల్ లో సిన్వర్ మృతదేహాన్ని గుర్తించారు. గత ఏడాది అక్టోబర్ లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హతమైన యాహ్యా సిన్వర్ తమ్ముడే ఈ మహ్మద్ సిన్వర్. యాహ్యా తరువాత హమాస్ చీఫ్ గా బాధ్యతలను స్వీకరించాడు. ఈ దాడుల్లో సిన్వర్‌తో పాటు రఫా బ్రిగేడ్ కమాండర్ మహ్మద్ షబానా కూడా మరణించారని అల్ హదత్ తెలిపింది. సిన్వర్ మరణవార్తను ఇజ్రాయెల్ ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. హమాస్ గాజా చీఫ్ చనిపోయి ఉండవచ్చనడానికి ఆధారాలు ఉన్నాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ వెల్లడించినట్లు ది జెరూసలేం పోస్ట్ పేర్కొంది. కాగా శనివారం అర్ధరాత్రి నుంచి గాజాపై వరుసగా మిస్సైల్ దాడులను సాగిస్తూ వస్తోంది ఇజ్రాయెల్. హమాస్ శిబిరాలను లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులను చేపట్టింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 103 మంది మరణించారు. వీరిలో సాధారణ పౌరులు అధికంగా ఉన్నట్లు చెబుతున్నారు.

## లష్కరే తోయిబా ఉగ్రవాది సైఫుల్లా హతం

**ఇస్లామాబాద్ మే 18:** లష్కరే తోయిబా కీలక ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ పాకిస్తాన్‌లో హతమయ్యాడు. సింధ్ ప్రావిన్స్‌లో గుర్తుతెలియని దుండగులు లష్కరే తోయిబా టాప్ కమాండర్ రజౌల్లా నిజామాని అలియాస్ అబూ సైఫుల్లా ఖలీద్‌ను కాల్చిచంపారు. సింధ్ ప్రావిన్స్‌లోని మట్లీ నగరంలోని ఫాల్కారా చౌక్ సమీపంలో అతన్ని చంపినట్లు పాక్ అధికారులు తెలిపారు. అతను తన ఇంటి నుండి బయటకు రాగానే గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు, దీంతో ఖలీద్ అక్కడికక్కడే చనిపోయాడు. అబూ సైఫుల్లా ఖలీద్ మలన్ ప్రాంత నివాసి, అతను చాలా కాలంగా కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొన్నాడని అధికారులు తెలిపారు. భారత్‌లోని నాగ్‌పూర్, రాంపూర్, బెంగళూరు దాడుల్లో ఖలీద్ హస్తం ఉంది. ఫేక్ ఐడీతో నేపాల్‌లో తలదాచుకున్న సైఫుల్లా ఖలీద్, ఇటీవలే సింధ్ ప్రావిన్స్‌కు మకాం మార్చాడు. పహల్గామ్‌లో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులు భారత్‌లో చొరబడేందుకు సైఫుల్లా సహకరించినట్టు గుర్తించిన పోలీసులు. ఆపరేషన్ సింధూర్ తర్వాత, సైఫుల్లా ఖలీద్‌కు భద్రత కల్పించింది పాకిస్తాన్ ప్రభుత్వం. ఈ క్రమంలో అతన్ని కొందరు కాల్చి చంపడం కలకలం రేపింది. కాగా కాశ్మీర్ జిహాద్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత, లష్కరే తోయిబా అతనికి ఘాజీ అబూ సైఫుల్లా అనే బిరుదును ఇచ్చింది. అయితే, ఇటీవల ఆ సంస్థ అతన్ని అప్రమత్తం చేసిందని, అతని కార్యకలాపాలను పరిమితం చేయాలని కూడా సూచించిందని సమాచారం. అంతేకాకుండా అతనికి భద్రత కూడా కల్పించారు. కానీ అతను మట్లి పట్టణంలోని తన ఇంటి నుండి బయటకు అడుగు పెట్టగానే, కొందరు వ్యక్తులు అతని తల, ఛాతీపై కాల్చి హతమార్చారు. ఈ మూడు దాడుల వెనుక సైఫుల్లా ప్రధాన సూత్రధారి. 2001లో, ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లోని సి ఆర్ పి ఎఫ్ గ్రూప్ సెంటర్‌పై ఉగ్రవాద దాడికి రజావుల్లా నిజామాని ప్లాన్ చేశాడు. ఈ దాడిలో, ఉగ్రవాదులు కాల్పులు జరిపారు.. ఇందులో ఏడుగురు సైనికులు అమరులయ్యారు. తరువాత, ఈ దాడి ప్రణాళికకు సంబంధించి దర్యాప్తు సంస్థలు ముందుకు తెచ్చిన పేర్లలో అబూ సైఫుల్లా అగ్రస్థానంలో ఉన్నాడు. బెంగళూరులో వరుస పేలుళ్లు 2005లో బెంగళూరులో జరిగిన వరుస పేలుళ్లకు కూడా అబూ సైఫుల్లా కుట్ర పన్నాడు. ఈ పేలుళ్లతో బెంగళూరు నగరం దద్దరిల్లింది. ఐటీ కంపెనీలు, ప్రభుత్వ సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగింది. నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. 2006 సంవత్సరంలో, నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని పెద్ద దాడికి ప్రయత్నించారు. భద్రతా దళాలు దాడి చేసిన వారిని సకాలంలో హతమార్చినప్పటికీ, ఈ దాడి వెనుక కూడా అబూ సైఫుల్లా సూత్రధారి అని దర్యాప్తులో స్పష్టమైంది.

## బిడ్డా బట్టలిప్పి ఉరికిస్తాం!

**పెబ్బేరు మే 18 (నిఘా న్యూస్)** భూ కబ్జాలకు పాల్పడ్డ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా,మానోపాడు మండలం, సందూర్ గ్రామంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బినామీల పేర్లపై సర్వే నెంబర్ 57 లోని 2 ఎకరాల 19 గుంటలు భూమిని భూ కబ్జా నిజమేనని నిర్ధారణ కావడంతో రెవెన్యూ శాఖ అధికారులు అక్రమణ దారులకు నోటీసులు జారీ చేశారని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు సేవ్ వనపర్తి-చేంజ్ వనపర్తి నినాదంతో ఆత్మగౌరవం కాపాడుకునేందుకు తనకు అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, భూ కబ్జాలను నిరూపించడంలో భాగంగా విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ డైరెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గద్వాల్ జిల్లా కలెక్టర్ సూచనతో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారన్నారు.తాను కబ్జాలకు పాల్పడలేదని ఎన్నికల ముందు నిరూపించాలని సవాల్ విసిరిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలకు దిగిన తాను ఎన్నడూ ఎదుటి వ్యక్తి పై వ్యక్తిగత దూషణలకు దిగలేదని స్పష్టం చేశారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం కు 22 2,400 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి చుక్క నీరు అందలేదని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తొంబై శాతం పనులు పూర్తయ్యాయని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు తాను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో మాట్లాడి 2,700 కోట్లు విడుదల చేయిస్తాను పూర్తి చేసి చూపాలని సవాల్ విసిరారు.పదహారు నెలల తన పాలనలో వనపర్తి నియోజకవర్గానికి 1000 కోట్ల విలువ గల అభివృద్ధి పనుల లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించానని గుర్తు చేశారు.భవిష్యత్తులో వనపర్తి నియోజకవర్గంలో సాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు 12 కోట్ల రూపాయలతో చెరువుల పునరుద్ధరణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నివేదికలను సిద్ధం చేస్తున్నామన్నారు.సీజన్లో రికార్డు స్థాయిలో 3 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతులు పండించారన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ రైతులపై ముసలి కన్నీరు చూపుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన నిర్వాకం వల్లే నేడు మిల్లర్లు 700 కోట్ల రూపాయల బకాయిలు పడ్డారని ఈ పాపం ఎవరిదని ఆయన ప్రశ్నించారు. వరి ధాన్యం కొనుగోళ్లలో చివరి గింజ వరకు కొంటామని అన్నదాతలు ఎవరు అధైర్య పడగలను ఆయన సూచించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అవినీతి లేని అభివృద్ధిని చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్,జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి,మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్,పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు ఏర్పాట్లపై మంత్రుల బృందం సమీక్ష

మొదటి పేజీ తరువాయి...



నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు సహా పలువురు కీలక నేతలు హాజరయ్యారు. సభావేదిక దగ్గర్నుంచి పార్కింగ్ ఏర్పాట్ల వరకూ అన్నింటిపైనా సమీక్షించారు. టీడీపీ మహానాడు ఈనెల 27,28,29 తేదీల్లో జరగనుంది. మహానాడులో రకరకాల వంటకాల తయారీ, వడ్డింపులకు వీలుగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మహానాడు బహిరంగ సభ ప్రాంగణం, ప్రతినిధుల సమావేశాలు, భోజన ఏర్పాట్లకు 125 ఎకరాల స్థలం వినియోగిస్తున్నారు. వేలాదిగా రానున్న వాహనాల కోసం పార్కింగ్‌కు 300 ఎకరాల స్థలాన్ని చదును చేసే పనులు కొనసాగుతున్నాయి. ప్రాంగణం అలంకరణ, బందోబస్తుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈసారి కడపలో జరగబోయే మహానాడులో భారీ ఏర్పాట్లు ఉంటాయని ప్రకటించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు. పక్కా ప్లానింగ్‌తో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. మొత్తంగా మూడ్రోజుల మహానాడులో మొదటి రోజు టీడీపీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చిస్తారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలు చేయనున్నారు. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మంత్రుల బృందం వెల్లడించింది.

### కారులో ఊపిరి ఆడక... నలుగురు చిన్నారుల మృతి

**విజయనగరం మే 18 (నిఘా న్యూస్)** విజయనగరం కంటోన్మెంట్ పరిధిలోని ద్వారపూడి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. కారు లాక్ పడటంలో అందులో చిక్కుకున్న నలుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం నలుగురు చిన్నారులు ఆడుకునేందుకు బయటకు వెళ్లారు. ఎంతసేపైనా తిరిగి రాలేదు. వారి తల్లిదండ్రులు వెతికినా కనిపించలేదు. చివరికి స్థానిక మహిళా మండలి కార్యాలయం వద్ద ఆగి ఉన్న కారులో నలుగురు చిన్నారుల మృతదేహాలను అక్కడున్నవారు గుర్తించారు. సరదాగా ఆడుకునేందుకు కారులోపలికి వెళ్లిన తర్వాత, లాక్ పడటంతో ఊపిరి ఆడక మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులను ఉదయ్ (8), చారుమతి (8), చరిష్మా (6), మనస్విగా గుర్తించారు.వీరిలో చారుమతి, చరిష్మా అక్కాచెల్లెళ్లు. ఒకేసారి నలుగురు పిల్లలు కన్ను మూయడంతో ద్వారపూడిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్నారుల మృతదేహాలను పట్టుకుని తల్లిదండ్రులు, బంధువులు రోధించడం ప్రతి ఒక్కరి హృదయాన్ని ద్రవింపజేస్తోంది.

### నీటి గుంతలో పడి ముగ్గురు చిన్నారుల మృతి

**కుప్పం మే 18 (నిఘా న్యూస్)** ఆడుకుంటూ నీటి గుంటలో పడి ముగ్గురు చిన్నారులు మృతి చెందిన ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే కుప్పం మండలం దేవరాజపురానికి చెందిన ముగ్గురు చిన్నారులు గౌతమి(7), షాలిని(6), అశ్విన్(7) వారు నివసిస్తున్న ఇంటి సమీపంలో ఆడుకుంటూ ఉన్నారు. అయితే ఆ పక్కనే ఇంటి నిర్మాణం కోసం తీసిన ఓ పునాధి ఉంది. అయితే గత కొన్ని రోజులుగా ఆ ప్రాంతంలో వర్షాలు కురవడంతో ఆ పునాధి గుంతలోకి భారీగా నీరు చేరాయి. ఈ క్రమంలో దాని పక్కనే ఆడుకుంటున్న చిన్నారులు ప్రమాదవశాత్తు ఆ నీటి గుంతలో పడిపోయారు. ఉపిరిరాకడ నీటిలోనే మునిగి ప్రాణాలు విడిచారు. ఇక గుంతలో చిన్నారులను గమనించిన స్థానికులను వారిని హాస్పిటల్‌కు తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే చిన్నారులు మృతి చెందినట్టు తెలిపారు. దీంతో ఆ ముగ్గురు చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తమ పిల్లలు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇక ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఒకే రోజు ముగ్గురు చిన్నారుల మృతితో దేవరాజపురంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా విజయనగరంలో కూడా ఓ విషాదకర ఘటన చోటుచేసుకుంది. ద్వారపూడి గ్రామానికి చెందిన నలుగురు చిన్నారులు కారులో ఆడుకుంటూ ఉండగా లాక్ పడి ఊపిరాడక మృతి చెందారు. ఇలా రాష్ట్రంలో ఒకే రోజు వరుస విషాదాలు నెలకొనడం తీవ్ర కలకలం రేపుతోంది. ఒకే రోజు ఏడుగురు చిన్నారులు మృతి చెందడం రాష్ట్ర వ్యాప్తంగా విషాదాన్ని నింపింది.



నారాయణపేట జిల్లా మక్తల్ లో ఆదివారం ఉరుములు మెరుపులతో భారీ వర్షం నమోదు కావడంతో సంతకు వచ్చిన చిరు వ్యాపారాలు వర్షం వలన వ్యాపారం చేయలేకపోయారు. ఇంటి నుంచి తెచ్చిన కూరగాయలు తిరిగి గ్రామానికి తీసుకెళ్లారు.

– నారాయణపేట, మే 17 (నిఘా న్యూస్):

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

### మల్లాపూర్ లో రోడ్ల నిర్మాణానికి 50 లక్షల నిధులు మంజూరు



**మల్లాపూర్, మే 18 (నిఘా న్యూస్):** మల్లాపూర్‌లో గవర్నమెంట్ స్కూల్ లైన్, పిట్టల బస్తీ రోడ్లకు సుమారు రూ.50 లక్షల రూపాయలు మంజూరైన సందర్భంగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ పరమేశ్వర్ రెడ్డి చొరవతో మల్లాపూర్‌కు లక్షలాది రూపాయల నిధులు మంజూరయ్యాయని అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ఆయన సూచించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షలాది రూపాయలను వెచ్చించి మల్లాపూర్ ని అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప్పల్ నియోజకవర్గానికి ఇప్పటివరకు పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 200కోట్లు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ సీనియర్ నాయకులు పీజీ సుదర్శన్, దంతూరి రాజు గౌడ్, కోయగూర బాలరాజ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్, ఫాసద్దీన్, మనోహర్, శైలజ, దిలీప్ గౌడ్, నందలాల్, సోనీ, జయంత్, ఈర్షత్, భాను బస్తీ వాసులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, మే 18(నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం కళాభూమి ది డెస్టినేషన్ అఫ్ ఆర్ట్స్ వారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. గురువు మధసూధన్, గురువు మోహన్ రెడ్డి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహన, శ్రీ విఘ్నరాజం భజే, అష్టలక్ష్మి, నమశ్శివాయతే, చూడరమ్మ, మహేశ్వరి మహాకాళి వినాయక కౌతం, గజవదాన, భజరే గోపాలం, జతిస్వరం, రామాయణ శబ్దం, దేవ దేవం భజే అంశాలను ప్రణవి, తన్వీ, హేతిక, మైథిల్యా, ఆర్వీ, అదవిత, వైభవి, శ్రీనిజ, ధ్రువి, రిత్విక, కీర్తిక, రిథిమా, మోక్షిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## మెడిసిటీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం




**మనోహరాబాద్, మే 18 (నిఘా న్యూస్):** మెడిసిటీ హాస్పిటల్ ఘనాపూర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిర కార్యక్రమాన్ని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కాళ్లకల్ గ్రామంలో ఏర్పాటు చేశారు, అనుభవం కలిగిన శాస్త్ర వైద్యులు ఈ ఉచిత వైద్య శిబిరంలో పేదలకు వైద్యాన్ని అందించారు. ముఖ్యంగా పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వృద్ధులు, మధ్య వయస్కులు, చిన్నపిల్లలు ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. వైద్యులు వారికి కావలసిన చికిత్స అందిస్తూ కావాల్సిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు, అత్యవసర పరిస్థితుల్లో మెడిసిటీ హాస్పిటల్ సంప్రదించి నట్లయితే వారికి కావలసిన వైద్యాన్ని చేస్తూ సరైన సమయానికి శాస్త్ర చికిత్సను అందించే వైద్య నిపుణులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు ఏషం నాగరాజు, బి ఐలేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బండారి రాజిరెడ్డికి నివాళు లర్పించిన కార్పొరేటర్ బన్నాల

**చిలుకానగర్, మే 18 (నిఘా న్యూస్):** చిర్యాలలోని బండారి వ్యవసాయ క్షేత్రంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత బండారి రాజి రెడ్డి గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కౌకొండ జగన్ ,బింగి శ్రీనివాస్ ,బాలు, పుష్ప రాజ్ శ్యామ్ , ముద్దం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొని రాజిరెడ్డికి నివాళులర్పించారు.



# కుల గణనలో మండల్ సిఫారసులు అమలు చేయాలి

- యువత చైతన్యాన్ని గ్రామీణ నిద్రపుచ్చుతున్న కార్పొరేట్ వర్గాలు
- జూన్ 9న దేశవ్యాప్త కార్మిక సమైక్య సమ్మె జయప్రదం చేయండి
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

**మైదుకూరు, మే 18 (నిఘా న్యూస్):** మైదుకూరులోని పుచ్చలపల్లి సుందరయ్య కాలనీలోని సిపిఎం కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్), సిపిఎం మైదుకూరు పట్టణ కమిటీ కార్యదర్శి షేక్ షరీఫ్ అధ్యక్షతన సిపిఎం సభ్యుల, కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అనంతరం, ఉగ్రవాదుల శిబిరాలపై భారత్ ఆర్మీ త్రివిధ దళాల నిర్దిష్ట లక్ష్యాలతో దాడులు సమర్థనీయమని, ఉగ్రవాదులను భారత ప్రభుత్వానికి పాకిస్థాన్ ప్రభుత్వం తక్షణం అప్పగించాలన్నారు. ఉగ్రవాదుల చేతుల్లో పాకిస్తాన్ పాలకులు కీలుబొమ్మ ప్రభుత్వం నడుస్తోందని ఆరోపించారు. పాకిస్తాన్ ప్రేరేపిత పాక్షిక దాడిని త్రివిధ దళాలు సమర్థవంతంగా నిర్దిష్ట లక్ష్యాలతో, పాకిస్తాన్ పౌరులకు, అక్కడి పౌర సమాజానికి హాని కలిగించకుండా భారత సైన్యం పరిమితి చెందిన ప్రజాస్వామ్యం ఆలోచనతో తిప్పికొట్టాయని, ఉగ్రవాద వ్యతిరేక ఆర్మీ చర్యల్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యం కలిగించుకోవడం మన విదేశాంగ విధానానికి పూర్తి విరుద్ధమన్నారు. నేడు దేశంలో బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత విభజన రాజకీయాలు చేస్తున్నాయని వాటికి స్వస్తి పలకాలని హితవు పలికారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర బిజెపి క్యాబినెట్ మంత్రి ఇండియన్ ఆర్మీకి చెందిన మహిళ అధికారి కల్నల్ సోఫియా ఖురేషిపై అనుచిత వ్యాఖ్యలు చేయటంపై ఆ రాష్ట్ర హైకోర్టు న్యాయస్థానం సుమోటోగా జోక్యం చేసుకొని, మంత్రి విజయ్ షాపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయమని, ఆ రాష్ట్ర డిజిపిని ఆదేశించడం జ్యూడిషియల్ యాక్టివిజంకు నిదర్శనం అన్నారు. వెంటనే బిజెపి సీనియర్ మంత్రిని ఆ రాష్ట్ర క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని అక్కడి ప్రజలు డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి, ఎన్డీఏ ప్రభుత్వం స్టార్టప్ ఆర్థిక, పారిశ్రామిక, ఉపాధి విధానం పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర, రాష్ట్రాల చిన్న, మధ్య తరహా పరిశ్రమల డేటా చూస్తే 90 శాతం మూత పడ్డాయని ప్రభుత్వ లెక్కలే తెలియజేస్తున్నాయన్నారు. ప్రారంభించిన మొదటి 5 సంవత్సరాల్లోనే 80 శాతం పరిశ్రమలు మూతపడుతున్నాయని ప్రభుత్వ సర్వేలే తెలుపుతున్నాయన్నారు. దశాబ్దం పాటు మనుగడ కొనసాగిస్తున్న పరిశ్రమలు కేవలం దేశంలో 8 శాతమేనని సర్వేలు వెల్లడిస్తున్నాయన్నారు. నిజమైన మార్కెట్ అవసరాలుకు కావలసిన ఉత్పత్తులు తయారీలో విఫలం అవడం, ఆర్థిక, పారిశ్రామిక, మార్కెట్ విధానాల్లో అసమర్థమైన ఆర్థిక ప్రణాళికలతో ఈ ప్రతికూల ఫలితాలు వచ్చాయన్నారు. ప్రజా నిధుల దుర్వినియోగం కార్యచరణ విఫలం కావడానికి కారణమన్నారు. ప్రజా అనుకూల ఆర్థిక నిపుణుల మార్గదర్శకాలు, వారు చూపుతున్న దారిని నిర్లక్ష్యం చేయడం, ప్రభుత్వం మద్దతు కేవలం ప్రచారం తప్ప ఆచరణ శూన్యం కారణమన్నారు. స్టార్టప్ వైఫల్యానికి మోడీ క్యాబినెట్ బృందం దేశంలోని 250కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలు అమలుకు తీసుకోవటమే దీనికి కారణం అని ఎద్దేవ చేశారు. సమాచార హక్కు చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, ప్రభుత్వాలు పాలకులు చేస్తున్న దురాగతాలు ప్రజలకు తెలియకుండా చేస్తున్నారన్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు పఠాన్ చాంద్ బాషా, పట్టణ కమిటీ సభ్యులు టి.గురయ్య, సి.రవి, కే.లక్ష్మయ్య, శాఖా కార్యదర్శులు బాలరాజు, వాసు, సుధాకర్, గంగమ్మ, కామసూ, గురయ్యా, గౌసు, పాంప్లేటి, బి.చాంద్ బాషా, సిపిఎం సభ్యులు హాజరయ్యారు.



## ఇరంగారిపల్లి గ్రామ తెలుగుదేశం కార్యవర్గం ఎన్నిక

### టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడుగా నరేష్, జనరల్ సెక్రెటరీ తాజ్ ఉద్దీన్



**చంద్రగిరి, మే18 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పులివర్తివారిపల్లెలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలను ఆదివారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు,జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఇరంగారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేష్,జనరల్ సెక్రెటరీ తాజ్ ఉద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా పంటపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు పి.పూర్ణచంద్ర, జనరల్ సెక్రటరీ కుందేటి కార్తీక్, వల్లివేడు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కె.శివప్రసాద్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ కె.మహేష్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎస్.మోహన్, రమణయ్యగారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు జి.షాజహాన్ బాషా,జనరల్ సెక్రెటరీ మునిరాజ, తోటతిమ్మయ్యగారిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రావిళ్ళ శ్రీనివాసులు నాయుడు, జనరల్ సెక్రెటరీ దద్దాల బాలచందు, శంఖంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎన్.రవిశంకర్, జనరల్ సెక్రెటరీ మురహరి, పెద్దభైనపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కె.రాజేందర్ నాయుడు,జనరల్ సెక్రటరీ కె.కిరణ్ కుమార్, నేంద్రకుంట గ్రామ కమిసతీష్టీ అధ్యక్షుడు జి.ప్రతాప్ నాయుడు, జనరల్ సెక్రెటరీ బి.వినోద్, సామిరెడ్డిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పి.భువనేశ్వర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ పి.భక్తవత్సల నాయుడు,పెద్దగొర్పాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు సూరినేని భాస్కర్ నాయుడు, జనరల్ సెక్రెటరీ జయ చంద్రరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నంగా బాబురెడ్డి,వైస్ ఎంపీపీ చిటిపిరాళ్ల చెన్నకేశవ రెడ్డి,ఏఎంసీ ఛైర్మన్ కె.సుధాకరయ్య,బొల్లినేని మహేష్, కనుమూరి సురేష్, మండలపు వెంకటేష్ బాబు,ఈశ్వర్ చౌదరి, కృష్ణమనే సావిత్రి,శానంబట్ల మీనా,లీల,అరుణ,నందీశ్వరి,రెడ్డి ప్రసాద్, వినోద్, గోకుల్,హరి రెడ్డి,జయ ప్రకాష్, రెడ్డి,విశ్వనాథ నాయుడు,మక్కిదేవ సహాయం,ఉమాపతి,రామ్ కి,ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### దేవాదాయశాఖ అధికారులపై...

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

- సరస్వతీ పుష్కరాలకు ఎంపీని ఆహ్వానించక పోవడం సిగ్గుచేటు
- దళితుడైనందుకే అవమానం
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్



**హనుమకొండ, మే18 (నిఘా న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొన్న ప్రారంభమైన సరస్వతి పుష్కరాల ప్రారంభోత్సవానికి పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశికృష్ణకు ఆహ్వానం ఇవ్వకపోవడం సిగ్గుచేటని, దళితుడైనందుకే ఎంపీని అవమానించారని వెంటనే నిర్లక్ష్యం వహించి, వివక్షత చూపించిన దేవాదాయ శాఖ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ స్థానిక ఎంపీ గడ్డం వంశీ కృష్ణకు జరిగిన అవమానం మేము దళిత జాతికి జరిగిన అవమానంగానే భావిస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి అయిన దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రోటోకాల్ విషయంపై, ఫ్లెక్సీలో ఎంపీ ఫోటో లేకుండా చేయడం బాధకరమన్నారు. ఎంపీని నిర్లక్ష్యంగా, వివక్షత కనబరచారన్నారు. ఎంపీకి జరిగిన అవమానంపై మంత్రి శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, శైలజ రామయ్యర్ ముఖ్య కార్యదర్శి దేవాదాయశాఖ దీనికి పూర్తి బాధ్యత వహించాలని, ఎంపీకి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.

## కాశీ విశ్వనాథ రాజగోపుర ప్రతిష్ట

### ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, మే 18 (నిఘా న్యూస్):** నేరేడ్ మెట్ లోని శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం 100సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆలయ రాజగోపుర ప్రతిష్ట, సతీ సమేత నవగ్రహ విగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మురుగేష్, అమీనుద్దీన్, శేఖర్ గౌడ్, జ్ఞానేశ్వర్, బాల కృష్ణ, రాజశేఖర్ రెడ్డి, బాల రాజు, సాయి, ఆలయ కమిటీ చైర్మన్ బీవీ వెంకట్రావు రాజా రావు ఆలయ కమిటీ నిర్వా హకులు జీఎం రమేష్, ఏ. రాజు, సామల సత్యనారా యణ,గంగాధరి కృష్ణ,గణేష్ కుమార్,సువర్ణ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో బెల్ట్ షాపులతో మహిళల బేజారు

### బెల్ట్ షాపులో వైపు కన్నెత్తి చూడని ఎక్సైజ్ శాఖ

**ఇల్లందు, మే 18 (నిఘా న్యూస్):** గ్రామాలలో బెల్ట్ షాపులు ఎనీ టైం ఏటీఎంల తయారయ్యాయి. హోమ్ డెలివరీ సదుపాయంతో ఒక్కో సీసా పై 30 నుండి 50 వరకు తీసుకుంటూ గ్రామాల్లో అమ్మకాలు కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో కూలీలు పనులకు వెళ్లకుండా బెల్ట్ షాపుల్లోనే తాగి తూగుతున్నారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జనే ధ్యేయంగా బెల్టు షాపులకు ఆటోలో ఉదయాన్నే మద్యాన్ని సరఫరా చేస్తూ కోట్లు కొల్లగొడుతున్నారు. కిరాణా షాపులు కూడా బెల్టుగా మారుతున్నందున దుకాణాల వద్దకు మహిళలు గ్రామాల్లో పోయే పరిస్థితి లేకుండా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు బెల్టు షాపులు లేకుండా చేస్తామని వాగ్దానాలు చేసి 18 నెలలు కావస్తున్న ఇంతవరకు బెల్ట్ షాపులపై ఎలాంటి చర్యలు చేపట్టలేదు అంటున్నారు. ఎనకటికి పండక్కో పబ్బానికి సారా ఉండేది ఇప్పుడు సారా పోయి బీరు, బ్రాందీ,విస్కీ రంగురంగుల బాటిలతో అనేక పేర్లతో వస్తున్న మద్యాన్ని బెల్ట్ షాపులకు అందిస్తూ యువతను ప్రత్యక్షంగా పరోక్షంగా పెడదోవ పట్టిస్తూ మందుకు బానిసలు చేస్తున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు.ఇల్లందు మండలం లో 29 పంచాయితీలు ఉండగా ఒక్కో పంచాయితీకి 10 నుండి 15 బెల్ట్ షాపులు ఉండటం షరా మామూలు అయిపోయింది, గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్నా కన్నెత్తి చూడని ఇల్లందు ఎక్సైజ్ శాఖ తీరు మారాలంటున్నారు. దీనికి తోడు చాలావన్నట్లుగా రోడ్ల పోంట ఎక్కడపడితే అక్కడ అడుగు తీసి అడుగేస్తే బెల్ట్ షాపులే దర్శన మిస్తున్నాయి.ద్విచక్ర వాహనంపై వెళ్లేవారు నీళ్లకు బదులు రోడ్ల వెంట ఉండే బెల్టులలో మద్యం సేవిస్తూ యాక్సిడెంట్లకు గురవుతున్నారు అంటూ మహిళలు వాపోతున్నారు.ఇంటి నుండి టూ వీలర్ తీస్తే సాయంత్రం కల్లా తిరిగి వస్తారో రారో భయంతో కుటుంబ సభ్యులు ఎదురు చూడాల్సి వస్తుంది అంటున్నారు.రోడ్ల వెంట, గ్రామాల్లో ఉన్న బెల్టులను తొలగిస్తే యాక్సిడెంట్లను కొంత మేరకైనా అరికట్టవచ్చని ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి బెల్టు షాపులను తొలగించాలని కోరుతున్నారు.




## పెమ్మసాని వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్



**చిట్వేల్, మే 18 (నిఘా న్యూస్):** ఓబులువారిపల్లి మండలం చిన్న ఓరంపాడు గ్రామానికి చెందిన పిడికిటి సుమలత, పిడికిటి సుబ్రమణ్యం దంపతుల కుమార్తె, చిట్వేల్ పట్టణం వాస్తవ్యులు పెమ్మ సాని నాగరాజు నాయుడు, చెంగమ్మ కుమారుడు పెమ్మసాని పురుషోత్తం, సౌజన్య వివాహ రిసెప్షన్ వివాహ వేడుక శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవస్థానం పాత చిట్వేల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, టిడిపి పార్టీ ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి నూతన వధూవరులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయుకులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుల నూతన కార్యవర్గం ఎన్నికకు ఆహ్వానం





**ముధోల్, మే 18 (నిఘా న్యూస్):** టీఆర్జెకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలం నియోజకవర్గ స్థాయి ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు ఎట్టెం రజిత, అష్ట దిగంబర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముధోల్‌లో జరిగే సమావేశంలో మండల, నియోజకవర్గ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తారని ఈ కార్యక్రమానికి కళాకారులందరు ఎక్కువ మొత్తంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. మరుగున పడుతున్న జానపద కళలను కాపాడుకోవాలని, నియోజకవర్గ స్థాయి ఎన్నికల అనంతరం రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు ఉంటాయని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి శాస్త్రీయ నృత్యం, కోలాటం, జానపదం, చిందు, యక్ష గానం, పౌరాణికంతో పాటుగా వివిధ రకాల కళాకారులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం జిల్లా స్థాయిలో జరిగే జానపద జాతరలో ప్రతీ కళాకారులు పాల్గొనవలసి ఉంటుందని పిలుపునిచ్చారు.

## ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

### ఇల్లందు డివిజన్ అధ్యక్షులు కాంతారావు



**ఇల్లందు, మే 18 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజన్ అధ్యక్షులు కాంతారావు మాట్లాడుతూ ఆర్.ఎం.పి, పిఎంపీ సోదరులు ప్రథమ చికిత్సకు పరిమితం కావాలని ప్రతి ఆర్ఎంపి, పిఎంపి సోదరులు ప్రభుత్వా నిబంధనలకు అనుకూలంగా కట్టుబడి ఉండాలన్నారు. ప్రథమ చికిత్స మాత్రమే నిర్వహించాలని, అర్హతకు మించి వైద్యం చేయరాదని తెలిపారు. గ్రామీణ వైద్యుల సహాయ సంఘం సమావేశం జూన్ 1న నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు,ఎస్.కె అన్వర్ పాషా, కార్యదర్శి మోహన్ రావు, కోశాధికారి పివి భద్రం , సహాయ కార్యదర్శి కిరణ్ కుమార్, ప్రచార కార్యదర్శిలు రవికుమార్, లక్ష్మణ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సీనియర్ వైద్యులు, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



**గోల్నాక కల్లు కాంపౌండ్ సమీపంలోని మచ్చి మార్కెట్ మూలమలుపులో రోడ్డుపై పడిన భారీ గోతి ప్రమాదకరంగా మారింది. నాలుగు రోజుల క్రితం ఒక్కసారిగా రోడ్డు కుంగిపోయి గోతి పడింది. దీంతో రాత్రుళ్లు రోడ్డుపై పడిన గోతి కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయమై జిహెచ్ఎంసి, జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.**

– అంబర్‌పేట, మే 18(నిఘా న్యూస్):



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం (ఎం)తుర్కపల్లి గ్రామంలో దుర్గామాత పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పల్సం సతీష్ గౌడ్ మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి మండల నాయకులు కంకల కిష్టయ్య బోల శ్రీనివాస్ సురేష్ తుమ్మల శ్రీనివాస్ పాలకూర్ల వెంకటేశం సంజీవరెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

– వలిగొండ, మే 18(నిఘా న్యూస్):

## పాతబస్తీ ప్రమాదంపై మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

### ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి




**ఖమ్మం, మే 18 (నిఘా న్యూస్):** హైదరాబాద్ పాత బస్తీలోని మీర్ చౌక్ వద్ద ఆదివారం ఉదయం చోటుచేసుకున్న అగ్నిప్రమాదం దురదృష్టకరమని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనలో 17మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అలాగే వారు త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, క్షతగాత్రులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## హజ్ యాత్రికులను సన్మానించిన ఎమ్మెల్యే



**మహేశ్వరం, మే 18(నిఘా న్యూస్):** హజ్ యాత్ర చేపట్టిన వాళ్ళు జీవితకాలం ఆధ్యాత్మిక భావనలో మునిగిపోతారని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. హజ్ యాత్రకు వెళ్తున్న షేక్ అఫ్జల్ దంపతులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సన్మానించారు. తెలంగాణ ప్రజలు క్షేమంగా ఉండాలని, మళ్ళీ టిఆర్ఎస్ పార్టీ వచ్చే విధంగా మొక్కుకుని రావాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇస్లాం ఐదు మూల స్తంభాలలో మక్కా ఒకటి. ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్రకు వెళ్లాలని అనుకుంటారన్నారు. ఇస్లాం మతం ప్రకారం ఉన్న ఐదు బాధ్యతల్లో హజ్ యాత్ర ఒకటి. అందుకే ఈ పవిత్రమైన యాత్ర చేపట్టేందుకు ముస్లిం సోదరులు ఎన్నో ఏళ్లు ఎదురు చూస్తారన్నారు.

## మల్కాజ్గిరి పీహెచ్సీలో ఆధునిక దంత వైద్య సేవలు



**శామీర్‌పేట, మే 18 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంత చికిత్సలో డాక్టర్లు అందిస్తున్న సేవలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి. మల్కాజిగిరి (పిహెచ్సి)లోని అత్యాధునిక దంత వైద్య విభాగం అభివృద్ధి చెందుతోంది. ప్రజలకు అధునాతన శస్త్ర చికిత్సలు అందించడంలో దంత వైద్య నిపుణుడు డా.పి.వినోద్ సేవలు ప్రత్యేకమైన గుర్తింపును పొందుతున్నాయి. ఆదివారం కార్తిక్, రోడ్డు ప్రమాదం కారణంగా ఎగువ దవడకు బలమైన గాయం అయ్యింది. డా.వినోద్ ఆధ్వర్యంలో అత్యుత్తమ సాంకేతికతతో పోస్ట్ కోర్ క్రౌన్ పిన్ ఫిక్సేషన్ చేయబడింది. ఎడమపై భాగంలోని లేటరల్ ఇన్సైజర్ పంటికు రూట్ కెనాల్ చికిత్స (ఆర్ సి టి) విజయవంతంగా చేయబడింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డా.సి.ఉమ గౌరి మాట్లాడుతూ మల్కాజిగిరి పిహెచ్సిలో దంత చికిత్సలు అత్యాధునిక విధానాలతో నిర్వహించబడుతున్నాయి. ఇది డా.వినోద్ కుమార్ నైపుణ్యం, సేవాభావానికి నిదర్శనం అని కొనియాడారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రభుత్వ రంగంలోనూ నాణ్యమైన దంత చికిత్సలు అందుబాటులో ఉన్నాయనే విషయాన్ని గుర్తు చేశారు.

## నిత్యజీవితంలో వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలి



**మనోహరాబాద్, మే 18 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండల కేంద్రంలో జిమ్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు చిటుకుల మహిపాల్ రెడ్డి. వారు మాట్లాడుతూ యువకులకు శారీర దారుణ్యానికి మనోవికాసానికి జిమ్ వ్యాయామం లాంటివి ఎంతో దోహదపడతాయని వీటి ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని వారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తూప్రాన్ మండల యూత్ అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ మండలం మైనార్టీ అధ్యక్షులు జావిద్ పాషా, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, కిట్టు యాదవ్, రింకు, తదితరులు పాల్గొన్నారు.

## మాతమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల

**మోటకొండూరు, మే 18 (నిఘా న్యూస్):** మోటకొండూరు మండలం చామాపూర్ గ్రామంలో మాతమ్మ పండుగ వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఐలయ్య ఆలయంలో మాతమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను శాలువాతో సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముటకొండూరు మండలం మాజీ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎల్లంల సంజీవరెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్గౌడ్ ముద్ద కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



### జైస్వాల్ గార్డెన్ కాలనీవాసుల

# ఇండ్ల అసెస్మెంట్ చేయిస్తా

- కాలనీవాసులు ముందుకొస్తే అధికారులను పిలిపిస్తా
- సీసీటీవీ కెమెరాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కాలేరు



**అంబర్‌పేట, మే18 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ కాలనీ వాసులు ముందుకొస్తే జిహెచ్ఎంసి ద్వారా ఇండ్ల అసెస్మెంట్ చేయిస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. కాలనీలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాలనీలో మొత్తం 28 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయగా, అందులో 40 శాతం కెమెరాల ఏర్పాటు వ్యయాన్ని కాలనీకి చెందిన ప్రముఖ న్యాయవాది జిల్లాల ప్రసన్నాంజనేయులు భరించగా మిగతా 60 శాతం కెమెరాల ఖర్చును ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ భరించారు. ఇట్టి సిసి టీవీ కెమెరాలను దాత జిల్లాల సుమతి ప్రసన్నాంజనేయులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మధు సత్యం గౌడ్, ప్రధాన కార్యదర్శి నోముల స్వామి గౌడ్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కాలనీ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల నుంచి ఎమ్మెల్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని కొన్ని ప్రాంతాలలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని అధ్యక్షుడు సత్యం గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అలాగే మ్యాన్ హోల్స్ అధ్వాన్నంగా మారడంతో పందికొక్కులు చేరుతున్నాయని వాటితో పలు ఇండ్లవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. దోమల నివారణకు ఫాగింగ్ చేసేవారు అసలు రావడం లేదని ఫిర్యాదు చేశారు. కొందరు మంచినీటిని వృధా చేస్తున్నారని, బయట నీళ్లతో కడగడంతో వరద లాగ మంచినీరు రోడ్లపై పారుతున్నాయని చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే వెంకటేష్ మాట్లాడుతూ కాలనీలో ఉన్న 247ఇండ్ల యజమానులు ఎంతమంది టాక్స్ కడుతున్నారని అడిగారు. టాక్స్ కట్టని వాళ్లు డేట్ చెప్తే జిహెచ్ఎంసి అధికారులను పిలిపిస్తానని తెలిపారు. టాక్స్ కట్టుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని, తమ ఇండ్ల అసెస్మెంట్ కూడా పూర్తి అవుతుందని పేర్కొన్నారు. కాలనీకి గేటు పెట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సరేనని ఆయన హామీ ఇచ్చారు. అయితే ఇండ్ల అసెస్మెంట్ పై దృష్టి పెట్టాలని సూచించారు. అందుకు కాలనీవాసులు సమర్థించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మధు సత్యం గౌడ్, ప్రధాన కార్యదర్శి స్వామి గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ ఎన్.రమేష్, అధ్యక్షుడు యాదవ రెడ్డి, జిల్లాల ప్రసన్నాంజనేయులు, సురేందర్, సిహెచ్ ఇంద్రసేన యాదవ్, పి.శ్రీహరి చారి, బి.మధుసూదనాచారి, కే ఈశ్వరయ్య, పి.రామస్వామి, కుందన సత్యనారాయణ, ఆడెపు లక్ష్మీపతి, జిల్లాల శ్రీ కుందన, ప్రక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేటలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**నారాయణపేట, మే18 (నిఘా న్యూస్):** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు వాహన దారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏ ఎస్ఐ ఆంజనేయులు వాహనదారులకు తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తాలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలని చాలావరకు నివారించవచ్చని సూచించారు. వాహనదారులు తప్పకుండా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడిపితే చాలావరకు రోడ్డు ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబంది, వాహనదారులు పాల్గొన్నారు.

## కుక్క కాటును నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు

### ఫీవర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్



**నల్లకుంట, మే 18 (నిఘా న్యూస్):** కుక్క కాటుకు నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలు పోయే పరిస్థితి దాపురిస్తుందని ఫీవర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. కుక్క కాటు ఆరోగ్యానికి ప్రమాదకరమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని నల్లకుంట పరిధిలోని ఫీవర్ ఆసుపత్రిలో కుక్క కరిచిన వెంటనే ప్రజలు సందర్శించిన కుక్కకాటు బాధితులకు నాణ్యమైన చికిత్స అందించి ప్రాణాపాయం నుంచి రక్షిస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. కుక్క కరిచిన వారికి విషం విరగడానికి విషం విరుగుడు సూదులలో భాగంగా యాంటీ రాబిస్ టీకాలతో పాటు నెలవారి ఇమ్మనో గ్లోబ్యరిన్స్ టీకాలు ఇవ్వడం జరుగుతుందని, తద్వారా మనిషి శరీరంలోని కుక్క కాటు విషం పూర్తిగా తొలగిపోతుందని స్పష్టంగా వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కుక్క కాటుకు ప్రాథమిక వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కుక్క కాటుకు నిర్లక్ష్యం వహిస్తే మాత్రం రేబిస్ వ్యాధికి గురి అయ్యి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని వెల్లడించారు. రేబిస్ వ్యాధి సోకిన వారిలో శ్వాస తీసుకోవడం ఇబ్బందికరంగా మారుతుందని తెలిపారు. నరాల బలహీనత, నరాలు చచ్చుబడిపోవడం జరుగుతుందని అన్నారు. కుక్క కరిచిన దినం నుంచి ప్రతి దినం మానవ శరీరంలో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. కుక్క కరిచిన 4 రోజుల నుంచి, మూడు నెలల లోపు రేబిస్ వ్యాధి ఎప్పుడైనా వ్యాప్తి చెందవచ్చునని స్పష్టంగా వివరించారు. కుక్క కరిచిన వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కానీ, నగరంలోని ఫీవర్ ఆసుపత్రిలో గాని యాంటీ రేబిస్ సూదులు తీసుకోవడం ఉన్నతమైన మార్గమని హితబోధ చేశారు. ఎండాకాలంలో కుక్కలకు దాహం వేస్తే త్రాగడానికి నీరు లభించదు. కావున కుక్కలు డిహైడ్రేషన్ కు గురి కావడం మూలాన చికాకు చెంది ప్రజలకు కరుస్తాయని గుర్తు చేశారు. ఎండాకాలంలో కుక్కకు కాటుకు గురయ్యే వారి సంఖ్య అధికంగా ఉంటుందని సూచించారు. కుక్క కాటుకు గురి అయిన బాధితులు వేల సంఖ్యలో ఆసుపత్రికి సందర్శిస్తున్నారని గుర్తు చేశారు. ప్రాథమిక దశలో వచ్చిన వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కుక్క కాటుకు జరిగే తీవ్రమైన పరిణామంపై ప్రజలకు అవగాహన లేక, ప్రాణాలను వదులుకోవడం బాధాకరమైన విషయమని, వారు ఆవేదనను వ్యక్తం చేశారు.

## వేములకొండలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**వలిగొండ, మే 18(నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు 36 సంవత్సరాల తర్వాత శ్రీలక్ష్మీనర్సింహ పంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పట్లో చదువు చెప్పిన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయు లందరినీ పూల మాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి మెమోంటోలు అందజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఒకరికొకరు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. తర్వాత ఉపాధ్యాయు లందరూ అనాటి తరగతి గదిలో జరిగినటువంటి జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు తమ పిల్లలపట్ల మరిన్ని సూచనలు అందించారు. విద్యార్థులు కూడా చిన్ననాటి స్మృతులను అధ్యాపకులతో పంచుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు చూపించిన ప్రేమ అనురాగాలు ఈనాటి కాలం పిల్లల్లో కరువైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ రోజుల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల వెంట పరిగెత్తే వారని నేటి కాలంలో విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు పరిగెత్తుతున్నారని గుర్తు చేశారు. అనంతరం ఆటపాటలతో కార్యక్రమాన్ని ఆనందకరంగా అట్టహాసంగా విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క అనుభవాలను పంచుకుంటూ 26 సంవత్సరాల తర్వాత మనమందరం కలుసుకున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని ఎన్నో వ్యయ ప్రయాసలను ఎదుర్కొంటూ అందరిని ఒకే వేదికపై కలిసేలా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బిట్ల గోవర్ధన్, కొల్లోజు లక్ష్మణ్ బాబు, కొత్త మంజులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయోధ్య రామయ్య, సత్తయ్య, సోమయ్య, యాదయ్య, ధర్మయ్య విద్యార్థిని విద్యార్థులు మునుకుంట్ల నర్సింహ, బిట్ల గోవర్ధన్, కొల్లోజు లక్ష్మణ్ బాబు, చోల్లేటి రవీంద్ర చారి, వాకిటి శ్రీనివాస్ రెడ్డి, ఏర్వ రాజు, కల్యూరి కృష్ణ, జక్క రాంరెడ్డి, జక్క ధనమ్మ,కప్పల విష్ణు, బోయపల్లి శ్రీనివాస్, అంబటి వెంకటేష్, మహమ్మద్ యాసిన్, బుంగ వెంకటేష్, అరిచెర్లపెల్లి అంజయ్య చారి, బంగారోజు నర్సింహ చారి, మారోజు పరమేష్ చారి, జక్కల వెంకటేష్, సంతోష్ కుమార్, లింగయ్య, కొత్త మంజుల, పోలేబోయిన నర్సమ్మ, విజయలక్ష్మి, కళ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డికి నేతల నివాళులు

**ఉప్పల్, మే18 (నిఘా న్యూస్):** చీర్యాలలోని బండారి వ్యవసాయ క్షేత్రంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత బండారి రాజి రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,నేతలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తనయుడు బండారి నీలంరెడ్డి, బండారి రాజిరెడ్డి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. బండారి రాజిరెడ్డి సుదీర్ఘకాలం ప్రజల కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేశారు. నిబద్ధతగల నేత బండారి రాజిరెడ్డి అని పేర్కొన్నారు. ఉప్పల్ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక రాజకీయ నాయకుడు బండారి రాజిరెడ్డి అని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన నిస్వార్థ నేత బండారి రాజిరెడ్డి అని కొనియాడారు. అలాంటి నేత ప్రజలకు దూరం కావడం బాధాకరమైన విషయమని పేర్కొన్నారు.

## టీడీపీ మధిర పట్టణ అధ్యక్షులుగా మల్లాది ఎన్నిక



**మధిర, మే 18 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ మధిర పట్టణ కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, తెలుగుదేశం పార్టీ మధిర నియోజకవర్గ పరిశీలకులు గుప్త సీతయ్య అధ్యక్షతన కమిటీని ఎన్నుకున్నారు. మధిర పట్టణ అధ్యక్షుడిగా మల్లాది హనుమంతరావు, ఉపాధ్యక్షుడిగా మేద వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా సట్టు వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లాది హనుమంతరావు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ఖమ్మం జిల్లా మధిర తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి పేరుపేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలిచే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు,రాష్ట్ర ఐటీడీపి మాజీ ప్రధాన కార్యదర్శి వేమురి సునీల్ కుమార్,మధిర రూరల్ మండల్ టీడీపీ బాధ్యులు మార్నీడు పుల్లారావు,జిల్లా టీడీపీ మాజీ ఉపాధ్యక్షులు వంగాల రామకోటి,రాష్ట్ర తెలుగుమహిళా నాయకురాలు మేడె పల్లి రాణి,కోనేరు రాణి,అంగడాల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## లింగమయ్య గుట్టలో ఎమ్మెల్యే పూజలు



**బాలాపూర్, మే 18 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్‌లో ఉన్న పురాతన ఆలయం లింగమయ్య గుట్టలో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి లింగమయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాదర్ గుల్ గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీశ్రీ లింగస్వామి మాణిక్యాల దేవీ కళ్యాణం ఘనంగా జరిపించారు. ఈ కళ్యాణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించారు. అనంతరం ఆమే మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఆలయానికి మరింత మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పురాతన ఆలయాలను,మన సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. ఇలాంటి ఉత్సవాలను పార్టీలు, వర్గాలకతీతంగా గ్రామస్తులందరూ ఒకే దగ్గర కలిసి చేసుకోవడం గ్రామస్తుల ఐక్యతను చాటుతుందనీ తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## పూడూరులో పోచమ్మ-మైసమ్మ బోనాల ఉత్సవాలు



**మేడ్చల్, మే 18(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ పరిధి పూడూరు గ్రామంలో మూడు సంవత్సరాలకు ఒక్కసారి వైభవంగా నిర్వహించే శ్రీ శివ్వంపేట పోచమ్మ-మైసమ్మ బోనాల ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి పాలకుర్తి శివప్రసాద్ అమ్మవార్లను నూతన వస్త్రాలతో సుందరంగా అలంకరించారు. ఆనవాయితీ ప్రకారం గ్రామంలోని వైశ్యులు అమ్మవారికి మొదటి బోనం సమర్పించారు. మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ బట్టు నాగిరెడ్డి కుటుంబ సభ్యులతో,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కంభం వెంకట్ రాజ్ తనయుడు కంభం అంజన్ రాజ్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున శ్రీ శివ్వంపేట పోచమ్మ- మైసమ్మ దుర్గమ్మ, ముత్యాలమ్మలకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కోలాహలంతో ఆలయ పరిసరాలల్లో సందడి నెలకొంది.

## నూతన సీఐ కొండలరావును సన్మానించిన ఫ్రెండ్స్ క్లబ్



**ఆలేరు, మే 18 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలోని నూతనగా బాధ్యతలు స్వీకరించిన ఎస్హెచ్ఓ సిఐ కొండలరావును ఫ్రెండ్స్ క్లబ్ పక్షాన ఆలేరు పెన్సిల్ అధ్యక్షుడు పూలనాగే ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులైన పూల సూర్య కుమార్ చంద్రకుమార్ వేట సందీప్ వట్టపు మాధవ్ పొడ సందీప్ క్లబ్ సభ్యులు సీఐ కొండలరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ కొండలరావు మాట్లాడుతూ క్రీడా విద్య, సాంస్కృతిక, సామాజిక వ్యాయామ కార్యక్రమాలని ఫ్రెండ్స్ క్లబ్ తీసుకెళ్లాలని మా సహకారం కూడా ఉంటుందని సీఐ కొండలరావు అన్నారు.

# హెూటల్ దోశలో బొద్దింక



**వినియోగదారుడికి వాంతులు విరోచనాలు**
**రాఘవేంద్ర ఉడిపి హెూటల్ నిర్వహణ అద్వాన్నం**


**షాద్‌నగర్, మే 18 (నిఘా న్యూస్):** గత కొంతకాలంగా షాద్ నగర్ బస్టాండ్ ఆవరణలో ఉన్న రాఘవేంద్ర ఉడిపి హెూటల్లో బొద్దింకలు, అన్నంలో వెంట్రుకలు వస్తున్నాయని ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. కానీ నేడు ఒక వినియోగ దారుడు దోశ ఆర్డర్ చేయగా సగం తిన్న తర్వాత దోశలో బొద్దింక ఉందని గమనించి వాంతులు చేసుకున్నారు. దీంతో హెూటల్ యజమాన్యాన్ని ప్రశ్నించగా పొంతన లేని నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారని వినియోగదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఇడ్లీలో బొద్దింక వచ్చిందని ఆరోపణలు ఉన్నాయి.

**ఫుడ్ ఇన్స్పెక్టర్లకు తనిఖీలపై నిర్లక్ష్యం ఎందుకు?**

ఇలాంటి ఫిర్యాదులు వచ్చినప్పటికీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇంతవరకు ఏ విధమైన కఠినమైన చర్యలు తీసుకోకపోవడం ప్రజలలో ఆగ్రహాన్ని పెంచింది. హెూటల్ యజమానులు తమ తప్పును అంగీకరించ కుండా, వినియోగదారుల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇది ఆరోగ్య ప్రమాదాలను మరింత పెంచుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించని హెూటళ్లపై ఉక్కు పాదం మోపాలని వినియోగదారులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

# ప్రతి కాలనీకి మంచినీరు అందజేస్తాం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్‌చెరు, మే 18 (నిఘా న్యూస్):** నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలకు సైతం రక్షిత మంచి నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో గల అపార్ట్మెంట్ వాసుల కోసం 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న పైపులైన్ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మంచినీరు అందించాలని లక్ష్యంతో నూతన రిజర్వాయర్లు, పంపు హౌస్ లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని, వాటిలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కృషి డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు అమరేందర్, ప్రధాన కార్యదర్శి మాణిక్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో పదవులు అంటే అలంకారాలు కారాదు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సోరంశెట్టి కిషోర్**



**మధిర, మే 18(నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో పదవులు అంటే అలంకారాలు కాదని బాధ్యతగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ అన్నారు.మండలంలోని దెందుకూరు, ఖమ్మంపాడు చిలుకూరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ, చిలుకూరు గ్రామంలో క్లస్టర్ ఇన్చార్జి నిడమానూరు వంశీకృష్ణ, ఖమ్మంపాడు గ్రామంలో వెంకయ్య బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ, గ్రామాల్లో బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కమిటీల ఎన్నికలు పండుగ వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని వారికి ఏదో ఒక పదవి హరిస్తుందని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నుకుంటాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య, దెందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఊట్ల రాంబాబు,రావిరాల సత్యనారాయణ, అయితం ప్రసాద్, పగిడిపల్లి దేవిడ్, నన్నేబోయిన గంగరాజు, అద్దంకి ప్రసాద్,తుమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీనివాసుల కళ్యాణం



**బెల్లంకొండ, మే 18(నిఘా న్యూస్):** మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 21వ కళ్యాణ మహెూత్సవం ఆదివారం చంద్రాజుపాలెం వడ్డెర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంజ గంగారావు సిని చిత్ర పరిశ్రమ ప్రముఖులు డైరెక్టర్ రాజంగి నరసింహారావు, జబర్దస్త్ చిట్టిబాబు, చిత్రం శ్రీను, సుమన్ శెట్టి, ఆనంద్ భారతి, సూర్య పాల్గొని స్వామి వారి కళ్యాణ మహెూత్సవాన్ని తిలకించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఓర్చు రాంబాబు, జనసేన వైస్ ప్రెసిడెంట్ ఏసు పాదం తమ్మిశెట్టి వెంకటగిరి నితీష్, మణికంఠ శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస క్షేత్రంలో అన్నదానం



**చోడవరం, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** చోడవరం శ్రీ ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో ఆదివారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం విజయవంతం అయింది. శ్రీనివాస క్షేత్రంలో కళ్యాణోత్సవాలు ముగింపు సందర్భంగా శ్రీవారి ఉత్సవ కమిటీ చైర్మన్ వింజమూరి శంకర్ కమిటీ సభ్యులు శ్రీవారి అక్షయపాత్ర అన్న సమారాధన సేవా సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు.

## కాప్రా సర్కిల్‌లో..

# జోరుగా అక్రమ నిర్మాణాలు

**• చైన్ మెన్‌ల అండదండలతోనే అక్రమ నిర్మాణాలు • చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**



**కాప్రా, మే18 (నిఘా న్యూస్):** సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాల జోరుగా కొనసాగుతున్నాయి. వెంకటేశ్వర కాలనీ, కృష్ణానగర్ కాలనీలలో అక్రమ నిర్మాణాలు ఊపందుకున్నాయి. కాలనీలో ఓ ఇంటి యజమాని అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టాడు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులకు సిబ్బందికి తెలిసినా చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు, టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళినా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాప్రా సర్కిల్ పరిధిలో ఎటు చూసినా అక్రమ నిర్మాణాలే కనిపిస్తున్నాయి.

సంబంధిత జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు వీటి వైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ అండ దండలతో అక్రమ నిర్మాణాలు ఊపందుకున్నాయని స్థానికంగా తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. అదే విధంగా వెంకటేశ్వర నగర్ కాలనీలలో అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, భవన యజమాని నిర్మాణాలను చేపట్టే ముందు జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సర్కిల్ అధికారులతో అనుమతులు తీసుకోవాలి, కానీ విరుద్ధంగా ఒకటి, రెండు అంతస్తులకు నామమాత్రపు అనుమతులు తీసుకొని ఆపై మూడు, నాలుగు, పెంట్ హౌస్ నిర్మాణాలు



చేపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు,చైన్ మెన్ లకు ముడుపులు ముట్టడం వల్లనే వారు మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ ఉన్నతాధి కారులు అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# పోటు ప్రసాద్ స్మారక స్తూపం ఆవిష్కరణ

ఖమ్మం, మే 18(నిఘా న్యూస్) తుదిశ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నీడలో పోరాటం సాగించిన పోటు ప్రసాద్ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు.ఆదివారం బోనకల్ రోడ్డులోని ఆదిత్య థియేటర్ సమీపంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దివంగత కార్మిక నేత పోటు ప్రసాద్ స్మారక స్తూపాన్ని హేమంతరావు ఆవిష్కరించారు. అంతకు ముందు స్థానిక జెడ్పి సెంటర్ నుంచి స్తూపం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హేమంతరావు మాట్లాడుతూ,పోటు ప్రసాద్ విద్యార్థి దశ నుంచి లౌకిక వామపక్ష భావజాలంతో పని చేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాట మార్గమే సరైన మార్గమని నమ్మి తుదిశ్వాస వరకు అదే పంథాలో పయనించారని హేమంతరావు తెలిపారు.విద్యార్థి నాయకునిగా,కార్మిక నేతగా, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా రథసారధిగా విభిన్న రూపాల్లో ఆయన పనిచేశారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ప్రసాద్ తన చివరి కార్యక్రమాన్ని ఖమ్మం కార్పోరేషన్ 40వ డివిజన్లో నిర్వహించారని ఇక్కడి ప్రజలు ప్రసాద్ ను నిరంతరం జ్ఞప్తికి తెచ్చుకునే క్రమంలో స్మారక స్తూపాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రజా పోరాటాలు నిర్వహించడమే ప్రసాద్‌కు



మనమిచ్చే ఘన నివాళి అన్నారు.స్మారక స్తూపం వద్ద సిపిఐ పతాకాన్ని రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా,కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, పోటు కళావతి,మహ్మద్ సలాం,మేకల శ్రీనివాసరావు,పోటు రాజా సాత్విక్, పగడాల మల్లేష్, స్థానిక నాయకులు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలి

**బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డా.దాసరి**




**హైదరాబాద్, మే 18 (నిఘా న్యూస్):** 42శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డా.దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఏడున్నర దశాబ్దాల నుంచి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీలను అన్ని రంగాలల్లో చిన్నచూపు చూస్తూ మోసం చేశాయని అన్నారు. ఆదివారం కొల్లాపూర్ లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు రిలే నిరహార దీక్షలో రిటైర్డ్ డీఈవో శివార్చక విజయ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పెబ్బేటి మల్లిఖార్జున్, పచ్చిపాల సుబ్బయ్య, బీసీ కుల సంఘాల నాయకులతో కలిసి డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ రిలే నిరహార దీక్షల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షుడు శివ శంకర్ యాదవ్, డాక్టర్ పగడాల శ్రీనివాసులు, సదానంద్ గౌడ్, బీసీ జన చైతన్య వేదిక రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బోయిని మహేష్ యాదవ్, బీసీ జన చైతన్య వేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,రాజేందర్,మేకల సాయిలు యాదవ్, వాకటి ఆంజనేయులు,గాలి యాదవ్, పెబ్బేటి కృష్ణయ్య, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యూజియంలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

**డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేదకుమార్**



**హైదరాబాద్, మే 18 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మ్యూజియం డే సందర్భంగా డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర హెరిటేజ్ డిపార్టుమెంట్, సివిల్ సొసైటీ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని గన్‌ఫౌండ్రీలోని సెంటినరి హెరిటేజ్ మ్యూజియంలో ఎ మ్యూజియం డే వాక్ నిర్వహించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ హెరిటేజ్ తెలంగాణ అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి స్వాగతం పలికారు. వేదకుమార్ మణికొండ చైర్మన్ డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్టు మాట్లాడుతూ ప్రపంచంలోనే నేషనల్ మ్యూజియం అతి ఉత్తమమైనదన్నారు. కుతుబ్‌షాహి పీరియడ్, అజఫ్‌షాహి పీరియడ్‌ల వరకు మ్యూజియంలకు ప్రాముఖ్యత ఇచ్చారని గుర్తుచేశారు. హైదరాబాద్ లోని సాలార్‌జంగ్ మ్యూజియం ప్రపంచలోనే గొప్ప మ్యూజియం అని అన్నారు. బోధన్, కామారెడ్డి ప్రాంతాల్లోని తాను పర్యటించి, స్థానికులను అడిగి, అక్కడి చారిత్రక కట్టడాలు, ప్రదేశాలను తెలుసుకొని, ఒక ప్రాజెక్టును రూపొందించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ మ్యూజియం క్యూరేటర్ ద్యావనపల్లి సత్యనారాయణ, రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ అర్కియాలజీ బాబ్జీ రావు, చరిత్రకారులు సంగనభట్ల నర్సయ్య, శ్యాంసుందర్, స్తపతి శ్యాంసుందర్, అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అర్కియాలజి కె.రూపి, సూపరిటెండెంట్ రాజు, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్టు కో-ఆర్డినేటర్ ప్రభాకర్, ఇన్‌చార్జి ఖైదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపురం నిర్మాణానికి 27లక్షల విరాళం

**దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం**
**పటాన్‌చెరు ఎమ్మెల్యే జిఎంఆర్**



**పటాన్‌చెరు, మే 18 (నిఘా న్యూస్):** పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన దైవభక్తిని చాటుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 200కు పైగా దేవాలయాలను సొంత నిధులతో నిర్మించడంతోపాటు పురాతన ఆలయాలను జీర్ణోద్ధారణ చేస్తున్నారు. తాజాగా జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని జీవి గుట్ట కాలనీలో నూతనంగా నిర్మించిన రాధాకృష్ణ దేవాలయం రాజగోపురం నిర్మాణానికి 27లక్షల భారీ విరాళం అందించారు. ఆదివారం ఉదయం స్థానిక ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి రాజగోపురాన్ని ఆయన ప్రారంభించారు. భవిష్యత్తులోనూ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ కౌన్సిలర్ బాశెట్టి కృష్ణ, నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ ఒలిఫెంట బ్రిడ్జి వద్ద తరచూ ట్రాఫిక్ జామ్



**సికింద్రాబాద్, మే 18 (నిఘా న్యూస్):** రెతిఫైల్ బస్టాండ్ వద్ద నున్న రైల్వే బ్రిడ్జి కిందనుండి వాహనాల రవాణా కు రైల్వే శాఖ ఎత్తుకు గల పరిమితిని నియమించిన కొంతమంది వాహన చోదకులు ఓలి ఫన్టా బ్రిడ్జి గుండా వెళ్ళే వాహనాలు వెళ్ళే ఎత్తుకు సంబంధించిన పరిమితులను అవగాహన రాహిత్యం లేకుండా బ్రిడ్జి వద్ద నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్య తో గంటలు గంటలుగా వాహనదారులు, తమ తమ విధులకు వెళ్ళే వారు ఆలస్యానికి గురయ్యే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఎప్పటికీ రద్దీగా గా ఉండే సికింద్రాబాద్ స్టేషన్ రోడ్ లో ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారానికి సంబంధిత ఆర్టీసీ అధికారులు బస్ డ్రైవర్ లకు అవగాహన కల్పించి ట్రాఫిక్ జామ్ సమస్యల వల్ల ప్రజా రవాణాను ఇబ్బంది కలుగకుండా చేయాలని ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ అధికారులకు ఇతర వాహన డ్రైవర్లకు నిబంధనలు ఉల్లంఘించి వారిపై కఠినంగా వ్యవహరించి జరిమానాలు విధించవలసిందిగా ప్రజలు కోరారు.

# భక్తి శ్రద్ధలతో దుర్గామాత జాగరణ

**తలసానిని సన్మానించిన ఆలయ నిర్వాహకులు**



**సికింద్రాబాద్, మే 18 (నిఘా న్యూస్):** జింఖానా గ్రౌండ్‌లో భక్తి శ్రద్ధలతో దుర్గామాత జాగరణను నిర్వహించిన వైష్ణోదేవి జాగరణ మండల్ ఆధ్వర్యంలో దశాబ్దాలుగా దుర్గామాత జాగరణను నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వైష్ణవీదేవి జాగరణ మండల్ నిర్వాహకులు ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సురేందర్ జోషి, పీయూష్ గుప్తా,రామ్ నివాస్ బన్సల్,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై అవగాహన సదస్సు







**శేరిలింగంపల్లి, మే 18 (నిఘా న్యూస్):** అభిప్రాయ సేకరణలో భాగంగా రాజ్ భవన్ రోడ్ లోని కత్రియ హెూటల్ లో వివిధ రిటైర్డ్ ఆర్మీ అధికారులు, సంఘాల నాయకులు, వ్యాపారవేత్తలు, మేధావులు, న్యాయవాదులు, వైద్యులు, ప్రజలతో సమావేశం నిర్వహించి ఒక దేశం - ఒక ఎన్నిక పై అవగాహన, అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ,వన్ నేషన్-వన్ ఎలక్షన్ జాతీయ కన్వీనర్ అనిల్ జీ, వన్ నేషన్-వన్ ఎలక్షన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులతో కలిసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని అనూష యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీగా సమస్యల పరిష్కారం

**ఎంపీ శబరిని కలిసిన శిరివెళ్ల జనసేన నాయకులు**



**ఆళ్లగడ్డ, మే 18 (నిఘా న్యూస్):** ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ల మండలంలోని అన్ని గ్రామాల్లోని సమస్యలు దశల వారిగా పరిష్కరిస్తానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. ఆదివారం శిరివెళ్ళ మండలం చిన్న కంబలూరు మెట్టవద్ద నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని శిరివెళ్ళ మండలం జనసేన పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికీ మండల కేంద్రం శిరివెళ్ల, మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న సమస్యలు జనసేన పార్టీ నాయకులు ప్రస్తావించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఎంపీని కలిసి వారిలో శిరివెళ్ళ మండల జనసేన పార్టీ నాయకులు కోటపాడు మాజీ సర్పంచ్ ఓబుళ కొండారెడ్డి, పసుల నరేంద్ర, పెసరాయి చాంద్ బాషా, తలారి పెద్ద బాలయ్య, పటాన్ ఇబ్రహీం ఖాన్, తేజ, నాగరాజు శెట్టి, జిల్లెల విజయ సింహా రెడ్డి, గౌండ వలి, భవానీ శంకర్, నవీన్, సాయి సి.మధు తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా మినీ మహానాడు



**శ్రీకాళహస్తి, మే 18 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఘనంగా మినీ మహానాడు కార్యక్రమం జరిగింది. నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జోల సుధీర్ రెడ్డి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి. వేలాదిగా తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ స్థానం కల్పించిన ప్రతి ఒక్క కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ కంట రమేష్ నాగమల్లి దుర్గాప్రసాద్ వినయ్ ఖాదర్ దసరా చారి కిషోర్ చెంచయ్య నాయుడు నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.



**తెలంగాణ రాష్ట్ర సచివాలయాన్ని సందర్శించిన మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన పోటీదారులు సచివాలయం నెక్లెస్ రోడ్డు తదితర ప్రాంతాలలో సందడి చేశారు.**

– హైదరాబాద్, మే 18 (నిఘా న్యూస్):



## స్వర్ణగిరిలో నృత్య నీరాజనం

**భువనగిరి మే 18 (నిఘా న్యూస్)** భువనగిరి స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర ఆలయంలో నృత్య నీరాజనం కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. శ్రీ మయూరి నాట్య కళాసాధన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. నృత్య గురువులకు శ్రీ బాలాజీ పురస్కారం, చిన్నారులకు శ్రీ శ్రీనివాస పురస్కారం అందజేసి ఆలయ నిర్వాహకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మయూరి నాట్య కళాసాధన సమితి నిర్వాహకులు వెంకటలక్ష్మి, రమ్య మౌనిక తోపాటు ఎస్వీబీసీ సీనియర్ రిటైర్డ్ కన్నడ ప్రొడ్యూసర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లింగస్వామి మాణిక్యాల దేవీ కళ్యాణం

**పాల్గొన్న బీజేపీ ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**

**లింగమయ్య జాతరకు పోటెత్తిన భక్తులు**





**బాలాపూర్, మే 18 (నిఘా న్యూస్)**: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన లింగమయ్య స్వామి ఆలయంలో ఆదివారం స్థానిక యాదవ సంఘం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి పరిసర గ్రామాల ప్రజలు కూడా తండోపతండాలుగా పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవం తిలకించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా బీజేపీ ఎంపీలు కొండా విశ్వేశ్వర రెడ్డి, ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకట రమణ, పైడి రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, అంజిరెడ్డి, గంగాపురం కావ్య కిషన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ రూరల్ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా అర్బన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి స్థానిక బీజేపీ నాయకులు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ ఉత్సవాలలో బీజేపీ రాష్ట్ర జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సూరన్ గుట్ట ఆలయ రోడ్డుకు మంజూరైన నిధుల నిలిపివేత

- భక్తుల సౌకర్యార్థం రెండు కోట్లతో వీధిలైట్లు వేశాము
- నాలుగు కోట్లతో రహదారి పనులకు నిధులు మంజూరు
- సూరన్ గుట్ట ఎల్లమ్మ ఆలయ రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**మహేశ్వరం, మే 18(నిఘా న్యూస్):** భక్తులకు భద్రత, రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే సబితారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని సర్దార్‌నగర్ నుండి రావిర్యాల వరకు వెళ్లే మార్గంలో ఉన్న సూరన్ గుట్ట ఎల్లమ్మ ఆలయ రోడ్డుకు మోక్షం లభించనుంది. ఈ రోడ్డుపై రోజూ వేలాది భక్తులు సూర్యగిరి ఎల్లమ్మను దర్శించుకునేందుకు వస్తుండటంతో, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో రెండు కోట్ల రూపాయలతో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయగా, రోడ్డు అభివృద్ధికి రూ.4 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను నిలిపివేసిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు రోడ్డు అభివృద్ధికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే పనులు ప్రారంభించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. భక్తులకు భద్రత, రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు లక్ష్మయ్య ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రెడ్డిగళ్ళ సత్యం, నాయకులు వెంకట్ రాజు రెడ్డి, సామ్యూల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలను.. మింగేస్తున్న ప్రజా ప్రతినిధులు

- సంగారెడ్డి, సదాశివ పేటలో అక్రమ నిర్మాణాలు ఆపండి
- కబ్జాలకు పాల్పడే ప్రజా ప్రతినిధుల క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సామాజిక కార్యకర్త శ్రీధర్ ఫిర్యాదు



**సంగారెడ్డి, మే 18(నిఘా న్యూస్):** సంగారెడ్డి సదాశివపేట మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాలుకన్యాక్రాంతం అవుతున్నాయని, అ భూములను కాపాడాలని సామజిక కార్యకర్త ఎం. శ్రీధర్ రాష్ట రెవెన్యూ శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కొండాపూర్ మండల లో భూ భారతి పైలెట్ ప్రాజెక్టు అవగాహన సదస్సుకు హాజరు సందర్బంగా ఐబీ గెస్ట్ హౌస్ చేరుకున్నారు. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు 33 వార్డులో ఉన్న సర్వే నెంబర్ 374లో ప్రభుత్వానికి చెందిన దాదాపు 900 గజాల భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని సామాజిక కార్యకర్త ఎం. శ్రీధర్ రెవెన్యూ శాఖ మంత్రి దృష్టి తెచ్చారు. సదాశివ పేట మున్సిపాలిటీ లో 590/1సర్వే నెంబర్ లో ఎకరం సీలింగ్ ల్యాండ్ కబ్జా చేశారని మంత్రి దృష్టికి తెచ్చారు.రెండు మున్సిపాలిటీల్లో విలువైన స్థలాలు భూములు అధికార పార్టీ నాయకులమని చెప్పి కబ్జాల పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అధికార ప్రభుత్వం పేరు చెప్పి ప్రభుత్వ అధికారులకు ఫోన్ చేస్తు ఎవరు ఏమి అనరు అంత నేను చుసుకుంటా అని భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, భూమిలను కాపాడాల్సిన ప్రజ ప్రతినిధులే ఈ అక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున విలువైన స్థలాలు భూములు బాధ్యత రెవిన్యూ శాఖపై ఉందని గుర్తు చేస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని సామజిక కార్యకర్త మంత్రిని కోరారు. మున్సిపాలిటిల్లో మున్సిపల్ ఆదికారులు రోడ్డు స్థలాలు కబ్జా చేసినా మౌనం పాటిస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి ఎంపీ రఘునందన్ రావు తన నియోజకవర్గంలో అక్బర్ పేట్‌లో 178ఎకరాల ప్రభుత్వ ల్యాండ్‌ను అక్రమంగా తన కుటుంబ సభ్యుల పేరున రిజిస్ట్రేషన్ చేసుకొన్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు కల్పి%శీ%చిన అధికారంను తమ స్వంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని తెలిపారు. సంగారెడ్డి సదాశివపేట మున్సిపాలిటీలల్లో ఇంటి నిర్మాణం లేక పోయినా, సంబంధిత ప్రైవేట్ వ్యక్తులు బిల్డింగ్ చూపి అధికారులను తప్పుదారి పట్టిస్తూ ఇంటి నంబర్లు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం తెచ్చిన 59 జీవో రాజకీయ అండతో మున్సిపాలిటీలో విలువైన స్థలాలు అక్రమంగా క్రమబద్ధీకరణ చేసుకోన్నారని పేర్కొన్నారు. నిరుపేదలకు అందల్సిన స్థలాలు రాజకీయ పార్టీ బడా బాబుల చేతుల్లోకి వెళు_న్నాయని పేర్కొన్నారు. ఇందిర్మ రాజ్యంలో నిరుపేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ అక్రమ నిర్మాణాలు కబ్జాలు ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.స్థానిక రెవిన్యూ, మున్సిపల్ అధికారులు ఇప్పటికే కొంతమందికి జారీ చేసిన ఇంటి నంబర్లు, నిర్మాణ అనుమతులను రద్దు చేసినప్పటికీ, రాజకీయ అండతో నిర్మాణాలు మళ్ళీ కొనసాగుతున్నారని పేర్కొన్నారు. మున్సిపాలిటీలల్లో అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించి విలువైన ప్రభుత్వ భూములను తిరిగి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డి కబ్జాదారులపై తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని శ్రీధర్ తెలిపారు.

### కాచిగూడ ఏసీపీ పరిధిలో...

# ఆపరేషన్ చబుత్రాను అమలు చేయండి

**అర్థ రాత్రుళ్లు జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను నివారించండి**



**అంబర్‌పేట మే 18(నిఘా న్యూస్):** అర్ధరాత్రుళ్లు రోడ్లపై జులాయిగా తిరుగుతూ అసాంఘిక, చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న యువకులే లక్ష్యంగా అమలు చేస్తున్న ఆపరేషన్ చబుత్రాను హైదరాబాద్ ఈస్ట్ జోన్ లోని కాచిగూడ సబ్ డివిజన్ పరిధిలో చేపట్టాలని పలువురు పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.ఏసిపి సబ్ డివిజన్‌లోని కాచిగూడ, అంబర్ పేట పోలీస్ స్టేషన్ల పరిధుల్లో కొందరు యువకులు రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్లపై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా రాత్రుళ్లు బస్తీలు, కాలనీల్లోని అరుగులపై యువకులు కూర్చుని మద్యం, గంజాయి సేవిస్తూ స్థానికంగా నానా న్యూసెన్స్ సృష్టిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే సదరు యువకులు మద్యం మత్తులో నేరాలకు పాల్పడడం, ఒకరితో ఒకరు గొడవలు పడడం జరుగుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ గస్తీ వాహనాలను చూసీ కూడా యువకులు ఏమాత్రం భయపడడం లేదని వారంటున్నారు. అదేవిధంగా అర్ధ రాత్రులు తెరిచి ఉంటున్న హొటళ్లు, పాన్ షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వద్ద యువకులు రెచ్చిపోతున్నారని వారు తెలిపారు. 'ఆపరేషన్ చబుత్రా' కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా యువకుల ఆగడాలను పూర్తిస్థాయిలో అరికట్టే అవకాశం ఉందని స్థానిక ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. హైదరాబాద్ నగరంలోని పాతబస్తీలో పోలీసు అధికారులు చేపట్టిన ఆపరేషన్ చబుత్ర చాలా వరకు సక్సెస్ అయిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు, అదనపు బలగాలు రాత్రివేళలలో పాతబస్తీలోని గల్లీ గల్లీలో తిరుగుతూ ఈవ్ టీజింగ్, వేధింపులకు పాల్పడుతున్న యువకులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ చబుత్రాతో పాతనగరంలో అర్ధరాత్రుళ్లు జరిగే నేరాలు, వేధింపులు తదితర కేసులను సౌత్ ఈస్ట్ జోన్ పోలీసులు చాల వరకు నివారించగలిగారని వారు తెలిపారు. సౌత్ ఈస్ట్ పాతబస్తీలో సత్ఫలితాలనిచ్చిన ఆపరేషన్ చబుత్రా కార్యక్రమాన్ని కాచిగూడ సబ్ డివిజన్ లోని అంబర్ పేట, కాచిగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో చేపట్టాలని ప్రజలు పోలీసున్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దేశానికి ఉగ్రవాదం మతోన్మాదం రెండింటి తోనూ ముప్పే

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే**

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం**




**ఖమ్మం, మే 18(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ఎన్నికలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని ఇప్పటికే జాప్యం జరిగిందన్న భావన, అసంతృప్తి ప్రజల్లో పెరుగుతుందని ఆయన అన్నారు. ఖమ్మం 40వ డివిజన్ మహాసభకు అధ్యక్ష వర్గంగా బానాల వీరబాబు, శివచరణ్ లు వ్యవహరించారు. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్ల పాటు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందని ప్రజలు మార్పు కోరుతూ కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారన్నారు.అధికార మార్పిడి సందర్బంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని ముఖ్యంగా నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ల పెంపు కోసం ప్రజలు ప్రభుత్వం వైపు చూస్తున్నారన్నారు.భూ భారతిని కూడా ఎటువంటి లోపాలకు తావివ్వకుండా నిర్వహించాలన్నారు. ఉగ్రవాదం, మతోన్మాదం దేశానికి ఎప్పటికైనా ప్రమాదమేనని హేమంతరావు స్పష్టం చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు సంబంధించి సిపిఐ పూర్తి మద్దతునిస్తుందని అదే సమయంలో మతోన్మాద చర్యలను సైతం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. జమ్ము కశ్మీర్ ఘటన తర్వాత మోడీ ప్రభుత్వం యుద్ధానికి ఎందుకు తెర లేపిందో ఆ తర్వాత ఎందుకు యుద్ధం నుంచి విరమించుకున్నదో అర్థం కావడం లేదని కానీ బిజెపి మాత్రం యుద్ధానికి ఉగ్రవాద చర్యలకు మతం రంగు పూస్తుందని ఆయన తెలిపారు.ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ -మౌలానా, నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, కార్పొరేటర్ బిజి క్లెమెంట్ తదితరులు ప్రసంగించగా రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాస్, పగడాల మల్లేష్, పట్టణ నాయకులు గాదె లక్ష్మి నారాయణ, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఏనుగు గాంధీ, తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావు

**డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కుటుంబాన్ని పరామర్శించిన సిసిఐ రాష్ట్ర అధ్యక్షులుమామిడి భీమ్ రెడ్డి**



**షాద్‌నగర్, మే 18(నిఘా న్యూస్):** ప్రముఖ సామాజికవేత్త డా. కొమ్ము వెంకన్న బాబు కుమారుడు డాక్టర్ మహర్షి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తీవ్ర ప్రతిధ్వనులను కలిగించింది. ఈ దుఃఖదాయక సందర్భంగా కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నేతలు ఆదివారం డా. వెంకన్న బాబు నివాసంలో కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. సీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీమ్ రెడ్డి నేతృత్వంలోని టీం కుటుంబానికి దుఃఖానుభూతి తెలిపారు. ఒక్క క్షణం ఆవేశంలో తీసుకున్న నిర్ణయం ఒక కుటుంబాన్ని చితికాడ్చేసింది. తండ్రిగా ఎదుర్కొంటున్న బాధను మాటలతో వర్ణించలేమని భీమ్రెడ్డి భావోద్వేగంతో పేర్కొన్నారు. యువకులు ఏ పరిస్థితిలోనైనా ధైర్యంగా నిలవాలి. ఆత్మహత్య ఎప్పుడూ పరిష్కారం కాదని ఉపాధ్యక్షుడు ఏ.వీ రావ్ హితవు చెప్పారు. సీసీఐ జాతీయ నాయకురాలు హరిప్రియ ప్రత్యేకంగా యువతను ఉద్దేశించి, సామాజిక ఒత్తిడులు, వ్యక్తిగత సమస్యలు ఎల్లవేళలా ఉంటాయి. కానీ వాటిని ఎదుర్కోవడానికి మానసిక బలం, సమర్థవంతమైన మార్గదర్శకత్వం అవసరమని నొక్కి చెప్పారు.సీసీఐ నేతలు ఈ సంఘటనను ప్రధానంగా తీసుకుని ప్రభుత్వానికి రెండు ముఖ్యమైన డిమాండ్లు విధించారు. మానసిక ఆరోగ్య విద్యను పాఠ్యాంశాల్లో చేర్చాలి.అన్ని ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్లలో కౌన్సిలింగ్ సెల్లులు ఏర్పాటు చేయాలి అని ప్రభుత్వానికి సూచన చేశారు. రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ ఆత్మహత్యలు అరికట్టడానికి యువతలో మానసిక ఆరోగ్య అవగాహనను పెంచే కార్యక్రమాలు తప్పనిసరని ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర అడ్వైజర్ సత్యనారాయణ రెడ్డి, సహాయ రాష్ట్ర కార్యదర్శి నరసింహా రెడ్డి, స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుడు మాదారం యాదిరెడ్డి, బెంజు సరియా పేపర్ మిల్ ఉద్యోగి రమణయ్య, రామ్ చందర్ తదితరులు పాల్గొని వెంకన్న బాబు కుటుంబాన్ని ఓదార్చారు.

## పేద విద్యార్థులకు హైదరాబాదులో ఉచిత వసతి

**త్వరలో కొత్తగూడెంలో వివాహ పరిచయ వేదిక**


**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ధారా రమేష్**



**ఇల్లందు, మే18 (నిఘా న్యూస్):** ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ధారా రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యులు విద్యా, వైద్య,వ్యాపార, రాజకీయ రంగాలలో రాణించినప్పుడే అభివృద్ధి సాధిస్తారని అన్నారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా భవన నిర్మాణం కోసం స్థల సేకరణ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షుడిగా పోటీ చేసినప్పుడు మేనిఫెస్టో చెప్పినటువంటి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ శాశ్వత సభ్యత్వాలు ప్రతి మండలంలో పది సభ్యత్వాలు పేద ఆర్యవైశ్యులకు అందించడం జరిగింది అన్నారు. త్వరలో కొత్తగూడెంలో వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేస్తామన్నారు. పేద ఆర్యవైశ్యులకు గ్రూప్ ఇన్సూరెన్స్ కూడా ఇవ్వటం జరిగిందని. హైదరాబాదులోని ఆర్యవైశ్య హాస్టల్ నందు అర్హులైన ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ఉచిత వసతి ఏర్పాటు చేపిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని ఉన్నటువంటి పేద ఆర్యవైశ్యులకు ఎటువంటి కష్టం వచ్చిన వారికి అండదండగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, కోశాధికారి తాతా శ్రీనివాస్ రావు, ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ,నరేంద్రుల అను, జిల్లా పొలిటికల్ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి కిషోర్, ఉపాధ్యక్షుడు దారా ధీరజ్, నరేంద్రుల అమర్ గుప్తా, తల్లాడ సాయి కుమార్, దివ్వెల నాగేశ్వరరావు, తాటిపల్లి సుబ్బారావు, మైలవరపు బసవయ్య, గౌరిశెట్టి పురుషోత్తం, చందా భద్రం, పసుమర్తి వాసు, కటకం బాలకృష్ణ, సుబ్బారావు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూపతి చంద్ర 'స్మారక పురస్కారాల ప్రదానం

- **భూపతి చంద్ర స్మారక కథానికల పోటి-2025 పురస్కారాల ప్రదానోత్సవ సభలో సంపాదకులు కే.రామచంద్రమూర్తి**




**హైదరాబాద్, మే 18 (నిఘా న్యూస్):** భూపతి చంద్ర 'స్మారక పురస్కారాల ప్రదానం అభినందనియం అని సీనియర్ సంపాదకులు కే.రామచంద్రమూర్తి అన్నారు. సాహిత్య చరిత్రలో 'కథానిక' ప్రక్రియకున్న విశిష్టతను గుర్తించి తెలుగు కథానికకు మరింత ఉద్వేగభరితమైన ఉత్తేజాన్ని అందించాలని కథానికల పోటీని నిర్వహించాలని ట్రస్ట్ అధ్యక్షులు ఎంఎల్.కాంతారావు నిర్వహించిన 'భూపతి చంద్ర' స్మారక కథానికల పోటి-2025 పురస్కారాల ప్రదానోత్సవ సభ ఆదివారం తెలంగాణ సారస్వత పరిషత్తుల్ నిర్వహించారు. కె.రామచంద్రమూరి (సీనియర్ సంపాదకులు) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఆత్మీయ అతిథిగా బి.నరసింగరావు (సినీ దర్శకుడు, సాంస్కృతిక ప్రతినిధి), గౌరవ అతిథిగా, ప్రొ.మన్నవ సత్యనారాయణ (పూర్వాధ్యక్షులు, తెలుగు శాఖ, నాగార్జున యూనివర్సిటి) పాల్గొన్నారు. సభా నిర్వహణ కార్యక్రమాన్ని సి.ఎస్?.రాంబాబు నిర్వహించారు. ఈ సంధర్భంగా పోటీలో ఎంపిక చేసిన కథానికలకు ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులను, ఐదు ప్రోత్సాహక బహుమతులను అందచేశారు. మణికొండ లక్ష్మీకాంతారావు తమ స్వాగతోపన్యాసంలో సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ తెలుగు కథానికకు మరింత ఉద్వేగభరితమైన ఉత్తేజాన్ని అందించాలనే ఒక బృహత్తర ఉద్దేశంతో కథానికల పోటీని నిర్వహించామని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ అవార్డులు అందజేస్తామని తెలిపారు. అనంతరం చాగంటి ప్రసాద్(హైదరాబాద్) 'తీరని రుణం 'ప్రథమ బహుమతి గెలుచుకోగా, ద్వితీయ బహుమతి, 'అనుకోని జ్ అతిథి'(ఉప్పులూరి మధుపత్ర శైలజ), తృతీయ బహుమతి 'కర్రెకోడి'(కొండ మల్లారెడ్డి, సిద్దిపేట), ప్రోత్సాహక పురస్కారాలను సమీద (ఎం.శ్రీనివాసరావు), వెన్నెల రాగం(గొర్లివాని శ్రీనివాస్), సాగని పయనం(వాసవ దత్తరమణ), శారదా విజయం(ఎస్ గంగలక్ష్మి), ఏది ముఖ్యం(పప్పు శాంతాదేవి) లను అందజేశారు. అనంతరం వారిని శాలువతో సన్మానించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com